101430

స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ 03

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

101430

సంపుటి: 14 సంచిక: 163 :: హైదరాబాద్, గురువారము 22 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

జూరిచ్ చర్చలు మరో రోజు పొడిగింపు

జూరిచ్, జూన్ 21

లాయకస్ నాయకులకు సమావేశం నేడు జరగనుంది. కాగా చర్చలు రేపు కూడా జరుగగలవని ఆశిస్తున్నట్లు తెలిసింది. నాయకత్రయ ప్రతినిధులు నేడు విడివిడిగా చర్చించి లావోస్ విరుద్ధవర్గాల సమీకరణ, మార్పు సమయంలో ప్రస్తుత ప్రభుత్వమే అధికారంలో ఉండడాన్ని గురించి ఒప్పందం కుదుర్చుకున్నారు. మిశ్రమ ప్రభుత్వ తక్షణ కర్తవ్యం, విధానాలపై కూడా అంగీకారం కుదిరినట్లే. అయితే మిశ్రమ మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలన్నది ఇంకా చర్చించబడలేదట.

శ్రీ ఢేబర్‌తో శ్రీ పళ్లంరాజు చర్చలు

హైదరాబాద్, జూన్ 21

ప్రదేశ్ కాంగ్రెసును పటిష్టం చేయడాన్ని గురించి, రానున్న జనరల్ ఎన్నికల్ని గురించి పి. సి. సి అధ్యక్షుడు శ్రీ ఎం పళ్లంరాజు శ్రీ యు. ఎన్. ఢేబర్‌తో యీవేళ చర్చలు జరిపారు. శ్రీ పళ్లంరాజు ఆరోగ్యం బాగున్నందు కుదుట పడింది. నేడాయన శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం రాజభవన్‌లో యివ్వబడిన విందుకు, శ్రీ ఢేబర్ శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కావించిన తేనీటి విందుకు హాజరయ్యారు.

గ్రామజీవితానికి అభివృద్ధి నిరోధశక్తుల ఆధిపత్య ప్రమాదం

పరిహారంగా పంచాయత్ ఎన్నికలకు రహస్య ఓటింగు పద్ధతి

ప్రదేశ్ పంచాయత్ సమ్మేళనమందు శ్రీ ఢేబర్ సూచన

పరిషత్తులు-సమితుల చట్టానికి కొన్ని ప్రధాన సవరణలు కోరుతూ తీర్మానాలు

(మా విలేఖరి) భువనగిరి, జూన్ 21

ప్రస్తుతం గ్రామజీవితం ప్రజాభివృద్ధి నిరోధకులయిన నాయకుల చేతులలో ఉందని, వారిలో చాలామంది స్వార్థపరులు, సదా తమను గురించి ఆలోచించుకొనువారే ఉన్నారని, అందుకే ప్రజలకు తమ నాయకులలో పూర్తి విశ్వాసంలేదనీ, ఈ నాయకత్వానికి రాజకీయ, సాంఘిక పూర్వ చరిత్ర లేదని నేడు కేశవనగర్‌లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్య సమ్మేళనము నారంభిస్తూ మాజీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు.ఎన్. ఢేబర్ అభిప్రాయపడినారు. గ్రామ పంచాయతుల సభ్యుల నెన్నుకొనుటలో రహస్యబ్యాలెటు పద్ధతిని ప్రవేశపెట్టినచో ప్రజలు తమకు నమ్మకమున్నవారినే ఎన్నుకొనగలరని ఆయన సూచించారు.

రాజకీయ పార్టీలు గ్రామ పంచాయతులలోకి ప్రవేశించి వాటిలో చీలికలు కల్పించగూడదని, అన్ని రాజకీయ పక్షాలకు చెందినవారు కలిసి గ్రామాభ్యుదయానికై కృషి చేయాలని శ్రీ ఢేబర్ కోరారు.

"గాంధీజీ సూచించినట్లు ఆంధ్రులు ఖాదీని అధికంగా ఉత్పత్తి చేశారు. ఆయన కలగన్న గ్రామ రాజ్యాన్ని స్థాపించి గ్రామాలలో దారిద్ర్యాన్ని పోదోలుటకు కృషిచేయుచున్నారు. భారతదేశములో గ్రామాలెంత పురాతనమయినవో పంచాయతీ వ్యవస్థ కూడ అంత పురాతనమైనదే. బ్రిటిష్ హయాంలో గ్రామాలు పూర్తిగా విస్మరింపబడినాయి. ఈ గ్రామాలలోతిరిగి పంచాయతీ వ్యవస్థలను నెలకొల్పి ప్రజలను ఉన్నతస్థాయికి తేవాలని గాంధీజీ ఆశించారు. అట్టి వ్యవస్థను ప్రస్తుతము ప్రవేశపెట్టి అమలుపరచుటలో ప్రజలు ఆసక్తితో పనిచేయుచుండుట ముదావహము అని శ్రీ ఢేబర్ తన ప్రారంభోపన్యాసములో పేర్కొన్నారు.

రాష్ట్రముఖ్యమంత్రికన్నా గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు అధికముగా పనిచేయగలరనీ, శాసనసభ్యులు హాలె శాసనాలు చేయకపోయినా గ్రామ నిర్మాణ కార్యక్రమాలలో వీరు సదా నిమగ్నులయి యుంటారనీ శ్రీ ఢేబర్ అన్నారు.

"పంచాయత్ కమిటీలకు పార్టీల ప్రమేయం లేకుండా ఎన్నికలు జరుగుట చాలామంచిది. గ్రామాభివృద్ధిచే కుటీర పరిశ్రమలభివృద్ధి పరచబడాలి. గూర్పువేధాలు లేకుండా ప్రతినాయకుడు గ్రామాభివృద్ధికి కృషిచేయాలి. పంచులు ఎన్నుకోబడిన తరువాత నిష్పక్షపాతముగా వ్యవహరించాలి."

"నానాటికి దేశంలో జనాభా పెరుగుచున్నది. పెరుగుచున్న జనాభాకు తగినంత భూమి మనదేశంలో లేదు. అందువలన నిరుద్యోగ సమస్య ఉత్పన్నమవుతుంది. నిరుద్యోగ సమస్యను తీర్చుటకు లఘు, గృహపరిశ్రమలు అభివృద్ధి [illegible] డాలి" అని శ్రీ ఢేబర్ చెప్పారు. [illegible] భూకమతాలలో [illegible] చుటకు సహకార [illegible] మని ఆయన ప్రకటించారు. [illegible] రైతులకు 2 నర [illegible] భూ వసతి లేదనీ, అంతకన్నా [illegible] భూ వసతులున్నవారు కూడా ఉన్నారనీ వీరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సహకార సేద్యానికి పూనుకోడం అవసరమనీ శ్రీ ఢేబర్ తెలిపారు.

పంచాయత్ సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ రాజ్యము ఒక పరీక్షవంటిదనీ. అందునెగ్గకున్న గ్రామాలు విపరీతకష్టాలను ఎదుర్కొనక తప్పదని శ్రీ ఢేబర్ హెచ్చరించారు. కాంగ్రెసు వాదులంతా ఐక్యతతో పంచాయతీ రాజ్య కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు జరుపాలని ఆయన కోరారు.

"ప్రజలు గ్రామాభివృద్ధికై తమ ప్రతినిధులను నెన్నుకున్నారు. అట్టి ప్రతినిధులు తామెందుకు ఎన్నుకోబడినారో ఆ పనులను నెరవేర్చుకున్న ప్రజలకు దోహము చేసిన వారౌతారు. ప్రజలకు పంచాయతీ రాజ్యంపైన నమ్మకము కూడ సడలుతుంది" అని శ్రీ ఢేబర్ మందలించారు.

శ్రీ సంజీవయ్య, శ్రీ బి ఎస్. మూర్తి ప్రసంగాలు

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ సదస్సులో ఉపన్యసిస్తూ గ్రామప్రజలు వాణిజ్యపంటలను అధికముగా పండించినప్పుడే గ్రామం ఆర్థికముగా మెరుగవుతుందని, సర్‌పంచ్ గ్రామాభివృద్ధికై ఎట్టి త్యాగాన్ని అయినా చేయాలనీ, గ్రామ పరిణాళికలకు ఆర్థిక చిక్కులు ఉన్నచో శ్రమదానం ద్వారా పనులను నెరవేర్చాలని కోరారు.

కేంద్ర సమాజాభివృద్ధి ఉపమంత్రి శ్రీ బి ఎస్. మూర్తి ఆంధ్రప్రదేశ్ భూదానోద్యమం లోను పంచాయతీ రాజ్య వ్యవస్థాస్థాపనలోనూ దేశానికి మార్గదర్శకమైనందుకు ప్రశంసించారు. పంచాయతీ సభ్యులు కుల, మత, విభేదాలను విస్మరించి గ్రామాభివృద్ధినే తమ ధ్యేయముగా నిడుకొని కృషి చేయాలని ఆయన కాంక్షించారు.

తీర్మానాలు

పార్లమెంటు, శాసనసభలందు సభ్యులైనవారికిజిల్లాపరిషత్తుల్లో ఓటింగ్ హక్కులేకుండాను లేదా పరిషత్తులకు సమితులకు అధ్యక్ష-ఉపాధ్యక్ష హోదాల్లో ఎన్నికయేవీలులేకుండానుపరిషత్తులు-సమితుల చట్టాన్ని సవరించాల్సిందిగా రాష్ట్ర పంచాయత్ రాజ్యసమ్మేళనం నేడు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

ప్రస్తుతం అమలులోనున్న చట్ట ప్రకారం జిల్లా పరిషత్తు స్థాయీ సంఘాల కధ్యక్షత వహించుటకు కలెక్టర్లకే వీలున్నదనీ, అలాకాక జిల్లా పరిషత్తు అధ్యక్షులకు అధిక అధికారాలతో స్థాయీసంఘాల అధ్యక్షతకూడ సంక్రమింపచేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ పంచాయత్ సమ్మేళనం తీర్మానించింది ప్రదేశ్ అంతకూ ఒకే పంచాయత్ చట్టం ఉండాలని కూడ సూచించబడినది.

ప్రస్తుత పంచాయత్ రాజ్ వ్యవస్థలో చేర్చబడని నగర ప్రాంతాలు కూడ ఈ వ్యవస్థలోకి తేబడాలని, అప్పుడు 10 లక్షలకుపైన జనాభాఉన్న మునిసిపాలిటీలకు జిల్లా పరిషత్తుల స్థాయి, 50 వేల జనాభాయున్నచో సమితి స్థాయి కల్పించవచ్చునని మరో తీర్మానం చేయబడింది.

పంచాయత్ రాజ్ సంస్థ పనిని పరిశీలించుటకు రాష్ట్ర స్థాయి లో ఒక వాల్యుయేషన్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుటకు యింకొక తీర్మానం చేయబడింది.

రహదార్ల అభివృద్ధికి 29 కోట్ల ఋణం

వడ్డీలేకుండా 50 సంవత్సరాల్లో చెల్లించేట్లుగా ఇండియాకు మంజూరీ

న్యూఢిల్లీ, జూన్ 21

ఇండియాలో రహదార్ల అభివృద్ధి నిమిత్తం అంతర్జాతీయాభివృద్ధి సంఘంవారు వడ్డీలేకుండా 29 కోట్ల ఋణం మంజూరు చేశారు.

ఈ ఋణాన్ని 50 సంవత్సరాల్లో తీర్చుకోవాలి, మొదటిదఫా చెల్లింపు 1971 ఆగస్టు 15న జరగాలి. అంతర్జాతీయాభివృద్ధి సంఘం ఇండియాకు అందజేసిన మొదటి పరవతి సౌకర్యం యిది. (అసలీసంఘం పరవతి సౌకర్యం యివ్వడం యిది రెండోసారి మాత్రమే. మొదటిసారి హోండురాస్‌కు ఋణకల్పన జరిగింది).

బిహార్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్రాలలో 19 వంతెనలతో పాటు 660 మైళ్ళపొడవు రహదార్ల నిర్మాణానికి యీ ధనం వెచ్చించబడుతుంది.

వాషింగ్‌టన్‌లోయీ ఋణసహాయపు ఒప్పందంపై నేడుసంతకాలు జరిగాయి.

ఈ ఋణ వినియోగంతో భారత దేశంలోని 15 వేల మైళ్ళ పొడవుగల జాతీయ రహదారిలో మధ్యమధ్యగల లోపాలు లోటుపాట్లు తీర్చబడగలవు.

తూర్పు జర్మనీతో సంవత్సరాంతానికి రష్యా శాంతి సంధి?

లండన్, జూన్ 21

తూర్పు జర్మనీతో రష్యా ప్రభుత్వంయీసంవత్సరాంతానికి శాంతి సంధి చేసుకొంటుందని రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్ నేడు తెలిపినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

రష్యాపై హిట్లర్ దాడికి చెందిన 20 వ వార్షికోత్సవ సభ నేడు క్రెమిలిన్‌లో జరిగినప్పుడు ప్రసంగిస్తూ క్రుశ్చేవ్ యీ ప్రకటన చేశాడట. త్వరలోనే యీ శాంతి సంధి ఆవశ్యకత ఉన్నట్లా తదన్నాడట కూడా.

విద్యావ్యాప్తికి, దురాచారనిర్మూలనకు మహిళల గురుతర పాత్ర

ప్రదేశ్ మహిళా సదస్సులో ఉద్బోధ

అన్నిరంగాల్లో పురుషులతో సమానావకాశాలకై అభ్యర్థన

(మా విలేఖరి) భువనగిరి, జూన్ 21

ప్రజాస్వామ్య భారతంలో మహిళల బాధ్యతలు గురుతరమైనవనీ స్వాతంత్ర్యానంతరం మహిళాభ్యుదయం సాధించబడినప్పటికీ మహిళలు సర్వతో ముఖాభివృద్ధిని పొందడానికి పురుషులతో సమానావకాశాలను పొందాలనీ శ్రీమతి సంగం లక్ష్మీబాయి (ఎం.పి) యీవేళ ప్రదేశ్ మహిళా సదస్సుకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

భువనగిరి భవానీ టాకీసులో జరిగిన యీ సదస్సుకు పరివర గ్రామాల నుండి కూడా పలువురు స్త్రీలు హాజరయ్యారు. శ్రీమతి టి. యోజనగంధి స్వాగతోపన్యాస మిచ్చారు.

స్వాగతోపన్యాసం

శ్రీమతి యోజనగంధి తమ స్వాగతోపన్యాసంలో స్త్రీ స్వాతంత్ర్యాన్ని నిర్వచిస్తూ యిలా తెలిపారు: "పురుషులచే స్త్రీలు అణచబడినా సగము జానినత్వము ఇంకా వున్నదనేది సూటిగా అర్థం చేసుకోవాలి స్త్రీలకు సమాన హక్కులు కావాలి, రావాలి, కాని స్త్రీలకు యెటువంటి హక్కు రావాలి, పురుషుడు తిరిగినట్టు బజారులలో తిరిగే హక్కుగాదు. దినమంతా కుర్చీలో కూర్చునే హక్కుగాదు. ముఖ్యంగా స్త్రీకి సంసారంలో తగిన వ్యక్తిత్వం లభించాలి పెళ్ళికాని పిల్లకు వరుని యెన్నుకొనే హక్కు కావాలి స్త్రీలకు జరిగే అత్యాచారాలు అన్యాయాలు రూపు మాసి పోవాలి. స్త్రీపట్ల పురుషుడికి చిన్న చూపు పోయి స్త్రీ కూడా తనతో సమానమైన జీవితపు విలువ కలదేనని పురుషులు గ్రహించాలి. ఈ హక్కులు లభించే వరకూ స్త్రీలు పోరాడవలసిందే"

శ్రీమతి సంగం లక్ష్మీబాయి స్వాతంత్ర్యోద్యమ సమయములో మహిళలు కావించిన కృషినిపేర్కొని మహిళాభ్యుదయానికి ప్రథమముగా మేలుకొలుపు పాడిన బాపూజీకి జోహార్లర్పించారు. పిల్లల్ని సన్మార్గములో పెట్టే బాధ్యతను తల్లులు నిర్వహించి బాల నేరస్తుల సంఖ్య తగ్గించాలని శ్రీమతి లక్ష్మీబాయి కోరారు. మహిళల కోసము కూడా సాయంకళాశాలలు అవసరమని ఆమె సూచించారు.

కుమారి ముకుల్ ముఖర్జీ

భారత జాతీయ కాంగ్రెసు మహిళా విభాగాధికారిణి కుమారి ముకుల్ ముఖర్జీ ప్రసంగిస్తూ కేరళలో కమ్యూనిస్టు పరిపాలన నాటి విద్యా పద్ధతిలోని లోపాల్ని గమనించి తమ పిల్లలకు రష్యా వైనాపాలు బోధించడాన్ని సహించని తల్లులే ఉద్యమించి ఎన్నికల్లో కాంగ్రెసు విజయానికి కారణమయ్యారని పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్‌లో కూడా మహిళల చైతన్యము తనకు సంతోషప్రదమౌతున్నదన్నారు. సాంఘిక దురాచారాల నిర్మూలనకై మహిళలు మొహల్లా కమిటీలుగా ఏర్పడి పని చేయాలని ఆమె సూచించారు.

శ్రీ ఢేబర్ ఉద్బోధ

ప్రదేశ్ మహిళాసదస్సులో ప్రసంగించడానికి శ్రీ యు. ఎన్. ఢేబర్ పంచాయతీ సమ్మేళన సభాస్థలి నుండి వచ్చారు. నవభారత నిర్మాణాన్ని పురికొల్పడానికి స్త్రీలు ప్రభుత్వానికి అండగా ఉండాలని శ్రీ ఢేబర్ ఉద్బోధించారు.

దేశాభివృద్ధికి స్త్రీలు వలనినంతగా తోడ్పడడంలేదని శ్రీ ఢేబర్ పేర్కొంటూ విద్యారంగ విస్తృతికై స్త్రీలు పూనుకోవాలనీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెడుతున్న నిర్బంధోచిత విద్యాపథకం విజయానికి మహిళలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలనీ శ్రీ ఢేబర్ సూచించారు.

దేశస్థులు కుల మత విభేదాలను విస్మరించాలనీ, సాంకేతిక విద్యార్జనపట్ల ఎక్కువశ్రద్ధ చూపాలనీ కూడా ఆయన కోరారు.

విద్యామంత్రి ప్రసంగం

ఈ సమావేశంలో విద్యామంత్రి శ్రీ ఎస్.బి.వి. పట్టాభి రామారావు ప్రసంగిస్తూ రాష్ట్రంలో అమలు జరుపనున్న నిర్బంధ విద్యావిధాన విజయములో స్త్రీలకు గురుతరపాత్రకలదనీ ప్రైమరీ విద్యారంగంలో స్త్రీలనే నియమించాలని కోరడం సమంజసమే గాని ఉపాధ్యాయినులుగా అంతమంది మహిళలు లభించడం కష్టమనీ తెలిపారు. కేంద్ర ఉపమంత్రి శ్రీ బి ఎస్. మూర్తి, రాష్ట్రమంత్రి కొండాలక్ష్మణ్ పి సి.సి. కార్యదర్శి శ్రీ వి వి. రాజు కూడా ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య దేశశ్రేయస్సాధనకై మహిళల బాధ్యత ఎక్కువైనదన్నారు. మహిళాభ్యుదయానికి ప్రభుత్వం తగు సహాయం చేయగలదనీ మహిళలు కూడా స్వయం కృషిని దానికి జోడించాలనీ ఆయన కోరారు.

తీర్మానాలపై చర్చ

ప్రదేశ్ మహిళా సదస్సులో వరకట్న నిషేధాభినందన తీర్మానాన్ని శ్రీమతి సీతా యుద్ధవీర్ ప్రవేశపెట్టారు. ఆడపిల్లపుట్టడమే ఒకవిచారహేతువుగా పరిణమించే వాతావరణం పోయిందనీ, వరకట్న వ్యాపారం యిక నశించగలదనీ ఆమె ఆశించారు. శ్రీమతి సుమిత్రాదేవి తీర్మానాన్ని బలపరిచారు.

నిర్బంధోచిత విద్యా తీర్మానాన్ని శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారి ప్రవేశపెడుతూ ప్రాథమిక విద్యాబోధనకు మహిళలనే నియమించాలని కోరారు. శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి తీర్మానాన్ని బలపరిచారు.

పరిశ్రమల తీర్మానాన్ని శ్రీమతి రోడామిస్త్రీ ప్రతిపాదించారు. ఆఫీసుల్లోనే కాక పరిశ్రమలలో కూడా స్త్రీలు పురుషులతో సమానముగా పనిచేసే సౌకర్యాలు కల్పింపబడాలనీ మహమ్మదీయ మహిళలు తమఖోషా పద్ధతికి స్వస్తి చెప్పి కుటీర లఘు పరిశ్రమల్లో పాల్గొనాలనీ ఆమె కోరారు. శ్రీమతి నాగలక్ష్మి తీర్మానాన్ని బలపరిచింది.

సాంఘిక దురాచారాల నిర్మూలన తీర్మానాన్ని శ్రీమతి ఖతీజా ఆలం ప్రతిపాదించగా శ్రీమతి శాంతాబాయి బలపరిచారు.

మద్యనిషేధ విజయానికి మహిళల బాధ్యతల్ని ఉద్బోధిస్తూ శ్రీమతి దోర్నిణంరాజు లక్ష్మీబాయమ్మ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీమతి లక్ష్మీశాంతమ్మ బలపరిచారు.

తీర్మానాలు

ఆంధ్రప్రదేశ్ ద్వితీయ రాజకీయ మహాసభ సందర్భంగా యిచట నిర్వహింపబడిన మహిళా సదస్సు వరకట్ననిషేధ చట్టాన్ని ఆమోదించినందుకు భారత ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఒక తీర్మానం చేసింది.

ఈ చట్టాన్ని అమలు పరచునపుడు రాష్ట్రస్థాయిలో ఒకవిజిలెన్స్‌కమిటీని ఏర్పాటు చేయాలని, వరకట్నమను సాంఘిక దురాచారాన్ని రూపుమాపుటకు ఆంధ్రప్రదేశ్ మహిళలు దీక్షబూనాలని యీ సదస్సు కోరింది.

నేటి సదస్సులో మొత్తం 8 తీర్మానాలు ఆమోదింపబడినవి.

ఆంధ్రప్రదేశ్‌లో నిర్బంధోచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ మరో తీర్మానం చేయబడింది.

ప్రాథమిక విద్యాబోధనకు మహిళలే తగినవారని యీ సదస్సు అభిప్రాయం వెలిబుచ్చుటేకాక తృతీయ ప్రణాళికాంతంవరకుప్రాథమికవిద్యాబోధనకై కేవలం మహిళలే యుండునట్లు చూడాలని తీర్మానించవైనది. ఈ ఉద్దేశమును దృష్టిలో నుంచుకొని పెద్దు మహిళలకుశిక్షణ విస్తృతికై ప్రత్యేక శిక్షణా కళాశాలను నెలకొల్పాలనికూడ సూచించబడింది.

ఆంధ్రప్రదేశ్ మహిళలు తమకనువగు పరిశ్రమలను చేపట్టి రాష్ట్రము పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు దోహదం చేయాలని. లఘుపరిశ్రమలలో మహిళలకు అధికముగా అవకాశాలు కల్పించాలని మరో తీర్మానంలో కోరబడింది.

మధ్య తరగతికి, క్రింది తరగతులకు చెందినట్టి విద్యావంతులైన మహిళలు పెక్కుమంది నిరుద్యోగినులుగానున్నారని. కనుక రాష్ట్రప్రభుత్వము పంస్థల నిర్వహణ, సాంకేతిక విషయజ్ఞానమునకై ప్రత్యేకముగా మహిళలకు శిక్షణ సౌకర్యాలు కల్పించుటకు యత్నించాలని, పారిశ్రామిక వేత్తలు అట్టి శిక్షణా పథకాలను తయారు చేయుటకు ప్రోత్సహింపబడాలని ఒక తీర్మానములో యుంది.

సాంఘిక దురాచారాలపై చేయబడిన తీర్మానములో చేపట్టిన చర్యలు సరిపోవుట లేదని అభిప్రాయం ప్రకటించబడింది. తీవ్ర చర్యలు తీసుకొనునానాటికి అధిక మౌచున్న సాంఘిక దురాచారాల నరికట్టుట సాధ్యపడదు. కనుకనే అన్ని సాంఘిక సంస్థలు, ప్రభుత్వము ముష్టి ఎత్తుటకు, పడుపువృత్తిని అరికట్టుటకు, కుష్ఠురోగులు, బలహీనులు, దీన తలిదండ్రులచే శ్రద్ధవహింపబడని పిల్లలు నిరాశ్రయులయిన స్త్రీలు, తదితరులను రక్షించుటకు శీఘ్ర చర్యలు తీసుకోవాలని సదస్సు కోరింది

త్రాగుడు దురలవాటును గూర్చి కూడ సదస్సు పరిశీలించింది. మద్యపాన నిషేధ చట్టంవల్ల యీ దురలవాటు తగ్గుటకు బదులు ఇంకా అధికమగుచున్నదని, యీ అలవాటు వల్ల స్త్రీలు మిక్కిలిబాధలకు గురికావాల్సి వస్తుందని, చట్టంద్వారానే కాక ఈ అలవాటును రూపుమాపుటకు ప్రజాభిప్రాయము కూడ కేంద్రీకృతంకావాలని చట్టాన్ని సమర్థవంతంగా అమలు జరుపుటకు మహిళలు తోడ్పడాలని యీ సదస్సు కోరింది.

నానాటికి పెరిగిపోవుచున్న జనాభా పట్ల తమ ఆశ్చర్యాన్ని వెల్లడిస్తూ ప్రతి గ్రామంలో కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని నెలకొల్పాలని సదస్సుఅభిప్రాయపడింది. కాంగ్రెసులో స్త్రీలను అధికముగా చేర్చుకొనుటకు ఒకకార్యక్రమాన్ని రూపొందించాలని వేరొక తీర్మానం చేయబడింది. గ్రామ పంచాయతులలోను, తెలంగాణముప్రిపాల్టీలలోను మహిళలకు స్థానాలు ప్రత్యేకించాలని యింకొక తీర్మానం ద్వారా యీ సదస్సు ప్రభుత్వాన్ని కోరింది.

గ్రామీణాభివృద్ధికి పంచాయతీలే ప్రధానప్రాతిపదిక

అన్నిఅభివృద్ధి పనులు వీనిద్వారానే జరుగాలని మంత్రి శ్రీ పి. రంగారెడ్డి వివరణ

కేశవనగర్, జూన్ 21

"ఆంధ్రప్రదేశ్ లోని ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానం క్రింద గ్రామ పంచాయతీ ప్రజల ప్రాథమిక సంస్థగా గుర్తించబడింది. సూటిగా ఎన్నికలు జరిగే సంస్థ ఇదొక్కటే. పైసాయిల్లోని పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు ఎన్నికలు పరోక్షంగా జరుగుతాయి. ఈ విధంగా ఈ మూడు సంస్థల మధ్య జీవ సంబంధం ఏర్పడుతుంది." అని నేడు కేశవనగర్‌లో పంచాయతీ సమావేశంలో ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిచెప్పారు.

నేడు మనం సమాజవికాస కార్యక్రమం విషయంలోనేకాదు. ఒక విధముగా మొత్తం జాతి జీవితంలోనే క్లిష్టతరుణంలో ఉన్నామని, సమాజాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచటం: ప్రజాస్వామిక భావాన్ని వ్యాప్తిచేసి, తద్వారా వ్యక్తిలో స్వావలంబనను సంఘంలో చొరవను పెంపొందించటం కార్యక్రమపు రెండు ప్రధాన లక్ష్యాలని, ప్రజల స్వంత సంస్థఅయిన పంచాయతీయే ఇందుకు పూనుకొనకపోతే, మరెవరివల్లనూ ఇది సాధ్యం కాదని ఆయన తెలిపారు.

సమాజాన్ని సోషలిస్టు విధానం ప్రకారం రూపొందించాలని దేశం నిర్ణయించింది. అంటే మన పురోగతికి నిదర్శనం స్వంత లాభాలు కాదు. సాంఘిక ప్రయోజనం. ఆర్థికాభివృద్ధి వలన చేకూరే ప్రయోజనాలు సంఘంలోని దుర్బల వర్గాలకు అందుబాటుగా పంపిణీ చేయాలి. ఆదాయం, ఐశ్వర్యం, ఆర్థికశక్తి ఇవి కేంద్రీకృతమై పోయే ధోరణి క్రమేపీ తగ్గాలి. సోషలిస్టు విధానంవైపు మొగ్గు చూపుటకు జీవన ప్రమాణాలను పెంచాలి: సమాజంలోని అన్ని వర్గాలకు ఒకే కృషిలో అందరం భాగస్వాములం అనే భావాన్ని ఏర్పరచాలి. సహకార వ్యవసాయ సంఘాల వృద్ధి వికాసాల మూలంగానూ, ఇతర రంగాల్లో సహకార విధానం అభివృద్ధి చెందటం మూలముగానూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలి. కాని భూమి లేని వారి సమస్యకు పరిష్కార మార్గం చూడాలి అందుకు గ్రామీణ ఆర్థిక వ్యవస్థయే కొత్త విధానాలను పెంపొందించుకోవాలని శ్రీ రంగారెడ్డి అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ యంత్రాంగం ప్రజలపై ఆధారపడి వుండాలి. ప్రజలు తమపై తాము ఆధారపడి వుండాలి. ఈ విధంగా సమగ్ర అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో సమాజ వికాస కార్యక్రమం ప్రారంభమైంది. మొదటి లక్ష్యం చాలా వరకు నెరవేరిందని రంగారెడ్డి అన్నారు.

గ్రామ పంచాయతీల కార్యక్రమాలు పౌర పరిపాలనకు. అభివృద్ధికి భూమి వ్యవహారాలకు, భూమి సంస్కరణలకు గ్రామ పారిశుద్ధ్యం జనన మరణాల రిజిస్ట్రేషన్; గ్రామరోడ్ల నిర్మాణం: నిర్వహణ: మంచి నీటి సప్లై ఏర్పాట్లు వగైరాలకు చెందివుంటాయని అభివృద్ధికి చెందిన కార్యక్రమాల్లో గ్రామంలో ఉత్పత్తికి సంబంధించిన పథకాన్ని రూపొందించటం: గ్రామానికి లభించే ప్రభుత్వ సహాయాన్ని అందుబాటు చేయటం: బంజరు భూములన్నింటి ఉమ్మడి భూములను: చెరువులను వదిలేసిన స్థలాలను అభివృద్ధి పరచటం: భూసార సంరక్షణ కార్యక్రమాలు; గ్రామంలోని ఉమ్మడిబావులు, చెరువులు వగైరాలకు మరమ్మత్తులు యుట సామాజిక కార్యక్రమాలకు మదానాన్ని ఏర్పాటు చేయటం: పశువుల ఉద్యమం వగైరాలను పెంపొందించటం, ఉమ్మడి భూముల సద్వినియోగం: గ్రామం మొత్తపు మంచికోసం కేటాయించిన భూములను సాగుచేయటం: స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్వహణకు, సాగుకు ప్రమాణాలను నిర్దేశించటం. అనుసరించ జేయటమూనని ఆయన చెప్పారు. భూమి సంస్కరణల విషయంలో పంచాయతీలు చేయవలసిన పనులు శాసనాలను బట్టి ఏర్పడతాయి. భూమి యజమానులకు. రైతులకు మధ్య కేటాయించవలసిన భూమిని నిర్ణయించటం, స్వంత సాగును మళ్ళీ ఉపక్రమించటం, వ్యవసాయ భూములకు గరిష్ఠ ప్రమాణాలను నిర్దేశించాక మిగులు భూములను నిర్ణయించటం. వాటిని పంపకం చేయటం- ఈ కార్యక్రమాలతో కూడా పంచాతీలకు సంబంధం ఉండేట్టు చూడాలి. ఈ కార్యక్రమాలను

[వివరపేజి చూడుడు]

నదీజలాల వివాదం:

ఆంధ్ర ప్రజకు ప్రధాని హామీ అవసరం

రాష్ట్ర హైకోర్టు అడ్వొకేట్ల సంఘ తీర్మానం

హైదరాబాద్, జూన్ 21

కృష్ణాగోదావరీ నదులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మింప తలపెట్టిన ప్రాజెక్టులకు కానీగుల్లాతీకమిషన్ నివేదిక ఆధారముగా దెబ్బరాదని రాష్ట్ర ప్రజలకు హామీయివ్వాలని ప్రధాని నెహ్రూనుకోరుతూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్ల సంఘం ఒక తీర్మానం చేసింది.

ఈ సాయంత్రం జరిగిన సమావేశములో శ్రీ కైలాసం, పోచంపాడు, సోమశిల ప్రాజెక్టులు మూడో ప్రణాళికలో అమలుజరుపబడుతాయని రాష్ట్ర ప్రజలకు హామీ యివ్వాలని తీర్మానరూపముగా హైకోర్టు అడ్వొకేట్లు ప్రధాని నెహ్రూను కోరారు. అలా హామీయిస్తేనే ప్రజల్లో చెలరేగుతున్న నిరాశ, అసంతృప్తి, ఆందోళనలు తొలగగలవని వారన్నారు.

1951 ఒప్పందాన్ని తిరుగతోడించాలని పూనుకున్న మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల ఒత్తిడికి కేంద్రం లొంగుబాటు చూపినందుకు తీర్మానములో నిరసన తెలుపబడింది.

"సాంఘికదురాచారాల విడనాడి అభ్యుదయం సాధించాలి"

సాంఘిక సంక్షేమ మంత్రిణి సందేశం

హైదరాబాద్, జూన్ 21

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి మాసుమా బేగమ్ బలసూర్‌లో యీనెల 19వ తేదీనుంచి జరుగుతున్న అఖిల ఒరిస్సా మహిళా మహాసభకు దిగువ సందేశం పంపారు:-

"తమ సంక్షేమముపట్ల మహిళా మణులలో చైతన్యము కలిగించుటకై సాంఘిక, వైజ్ఞానిక, ఆర్థికాది అంశాలకు సంబంధించిన విస్తృత కార్యక్రమముతో అఖిల ఒరిస్సా మహిళా మహాసభ యీనెల మూడవ వారములో బలసూర్‌లో జరుగుతున్నట్లు తెలుసుకొని ఆనందించాను. ఈ మహాసభ ఆశయము నిజముగా బ్రశంసాస్పదమైనది స్వతంత్ర భారతదేశములో మహిళా సంక్షేమ కార్యక్రమములో కూడుకొని లేని ఏ సాంఘిక సంక్షేమ పథకమైనా అసమగ్రమైనదే అవుతుంది. కనుకనే ఇప్పటికి ముగిసిన రెండు పంచవర్ష ప్రణాళికలలో నైతేనేమి, ఇటీవలనే ఆరంభమైన తృతీయ ప్రణాళికలో నైతేనేమి మహిళాభ్యుదయానికి సంబంధించిన పెక్కు పథకాలను చేర్చడము జరిగింది. మూడవ పంచవర్షప్రణాళికా అలాగే స్త్రీ జనాభ్యుదయానికి తలపెట్టిన అనేక పథకాల సాఫల్యము మహిళా లోకము పిటీపట్ల చూపు శ్రద్ధాసక్తులపై ఆధారపడి వుంది. దారిద్ర్యము, అనారోగ్యము, నిరక్షరాస్యతలను నిర్మూలించడానికై మనమంతా ప్రబలముగా కృషిచేస్తే మన పురోభివృద్ధికి ప్రతిబంధకముగా వుంటున్న తరాలనాటి సాంఘిక దురాచారాలను తదితర అవాంఛనీయమైన దృక్పథాలను విడనాడటములో విజయము సాధించవలెను."

"ఈమహాసభ విజయానికి నాశుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను."

కొత్త కంపెనీల పేర్లు

పరిస్థితిని వ్యవస్థాపకులు ముందుగానే తెలుసుకోవాలని సలహా

న్యూఢిల్లీ, జూన్ 21

కొత్త కంపెనీలు స్థాపించేవారు పెట్టుబడులజారికి అనుమతి ఉత్తర్వులు పొందేముందు లేక పారిశ్రామిక లైసెన్సులు పొందేముందు తమ కంపెనీలకు పెట్టనున్న పేర్ల విషయములో కంపెనీల రిజిస్ట్రారు ఆమోదము పొందాలనీ, కంపెనీల రిజిస్ట్రేషను సమయములో అట్టి పేర్లు లోగడ కంపెనీలకు వున్నవైతే రాగల ఇబ్బందులు నివారించడానికి వీలవుతుందనీ కంపెనీల నిర్వహణశాఖ మొన్ననొక ప్రకటనలో తెలియ చేసింది.

అనేక సందర్భాలలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషను కోసము దరఖాస్తులు దాఖలు చేసినప్పుడు ఆ కొత్తకంపెనీల పేర్లు లోగడ కంపెనీలవి అయివుండడము, లేదా వాటిని పోలివుండడము జరుగుతున్నదని అందువల్ల చిక్కులు ఏర్పడుతున్నాయనీ, 1950వ సంవత్సరపు చిహ్నాలు, పేర్లు (అక్రమ వాడక నిరోధక) చట్టము మేరకు లోగడవున్న పేరు లేక దానికి పోలిన పేరువున్న కంపెనీల రిజిస్ట్రేషను అనుమతించబడదనీ, అందువల్ల కొత్తకంపెనీలను స్థాపించేవారు తాము పెట్టబోయే పేర్లను గురించి ముందుగా కంపెనీల రిజిస్ట్రారునుంచి తెలుసుకోవాలనీ ఈ ప్రకటనలో తెలియ జేయబడింది.

ఇండియాలోని పోర్చుగీస్‌లంకలు

విమోచన కృషిలో సోవియట్ ప్రజల సహాయం

మాస్కో, జూన్ 21

భారతదేశంలోని పోర్చుగీస్ లంకలగు గోవా, డామన్, డయ్యాల విముక్తం చేయడానికి భారతప్రజలు సాగించే కృషిలో సోవియట్ ప్రజల అండదండలు ఉండగలవని ఇక్కడజరిగిన ఒకసమావేశంలో ప్రకటించబడింది.

సోవియటు ఇండియా సాంస్కృతిక సంబంధాల సంఘ అధ్యక్షులు అకెడెమీషియన్ నికోలాయ్ సిట్సిన్ ఈసమావేశములో మాట్లాడుతూ తమ భూభాగంనుండి పోర్చుగీస్ వలసదారుల ఖాళీచేయించడానికి భారత ప్రజలు జరిపే కృషిలో సర్వదా సోవియటు ప్రజల సహాయ సహకారాలు ఉండగలవన్నాడు.

త్వరలో షోంబే విడుదల

ఎలిజబత్‌విల్లి, జూన్ 21

కాంగో కేంద్ర ప్రభుత్వంచే నిర్బంధంలో ఉంచబడిన కటాంగా అధ్యక్షుడు మోయిసే షోంబే విడుదల త్వరలో సంభవం కాగలదని కటాంగా ప్రభుత్వ సన్నిహిత వర్గాలు తెలుపుతున్నాయి.

ప్లవ సం॥ నిజ జ్యేష్ఠ శు॥ నవమి
తె. 4-15 హస్త రా 11-19
ఉ. వ. 6-34 మొ: 8-17 వరకు
(శాలివాహన శకము: 1-4-1883)
22-6-1961 గురువారము

"గుణమూర్తి మాయ
దాని నిని గణుతించెద
నన్నఁ దెగడు గ్రాహ్య
త్వంబున్ గుణములఁ
బెడఁబాపంగా గణనా
తీత మగు వెలుఁగు
గనుఁ దాన తనుఁ."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

22 జూన్ 1961
గురువారము

ఆంధ్రప్రదేశ్ రాజకీయ మహా సభలు

భువనగిరిలో ఆంధ్రప్రదేశ్ రాజకీయమహాసభలు రెండు రోజులపాటు విజయవంతముగా జరిగినవి. ఆంధ్రప్రదేశ్ యేర్పాటైన తరువాత జరిగిన రెండవ రాజకీయ మహాసభలు యివి. ఇంతకుముందు మొదటి రాజకీయ మహాసభలు ఖమ్మంలో జరిగియుండెను. ఆ మహాసభలను అప్పటి అఖిల భారతకాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభించగా, అప్పటి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు అధ్యక్షత వహించియుండిరి. ఈ రెండవ రాజకీయ మహాసభలను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభించగా, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజుగారు అధ్యక్షత వహించినారు. మహాసభలలో జరిగిన ప్రసంగాలు, ఆమోదించిన తీర్మానాలు పత్రికలలో ప్రకటితమైనవి.

ఈ రెండవ రాజకీయ మహాసభలకు మరియొకవిశిష్టతగలదు. కొంత కాలమునుండి ఆంధ్రప్రదేశ్ రాజకీయ రంగములో ముఠాల ప్రభావము హెచ్చుగా కనుపించుచున్నది. ఫిబ్రవరి నెలలో హైదరాబాదు నగరానికి విచ్చేసిన ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో ప్రసంగించుచు, యీ ముఠాల యేర్పాటు మిక్కిలి అనర్థదాయకమని హెచ్చరించి, ముఠాలను ఉపసంహరించవలెనని ఆదేశించి, కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ఆవశ్యకతను ఉద్ఘాటించియుండిరి. త్వరలో సాధారణయెన్నికలు జరుగనున్నవి. ఈ యెన్నికలకొరకు చేయవలసిన యేర్పాటులు ప్రారంభమైనవి. ఈ పరిస్థితిలో ఆనాడు ప్రధానమంత్రి కావించిన హెచ్చరికను గమనించి కాంగ్రెసువాదులు ముఠాలకు స్వస్తిచెప్పి, క్రమశిక్షణతో పురోగమించవలసిన ఆవశ్యకత కలదు. ఈ పరిస్థితులలో స్వయముగా కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు స్వరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో రెండు వారాలకుపైగా పర్యటనగావించినారు. కాంగ్రెస్‌లో ఐకమత్యసాధన యీ పర్యటన ముఖ్యోద్దేశమై యున్నది. ఈ పర్యటనలో కాంగ్రెస్ అధ్యక్షుల వెంబడి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు గారు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఉండుట గమనించదగినవిశేషము. పర్యటన ముగిసిన తరువాత యీముగ్గురు మహాశయులు కాంగ్రెస్‌లో గ్రూపు విభేదాలు, ముఠారాజకీయాలు అంతరించినవని ప్రకటించుట ప్రత్యేకముగా గమనించదగిన విశేషము ఈ తరుణమున ఆంధ్రప్రదేశ్ రాజకీయ మహాసభలు జరిగినవి. కావున యీ మహాసభలు సర్వవిధాలవిశిష్టమైనవని చెప్పవలసి యున్నది.

ఈ మహాసభల సందర్భమున ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు పతాకావిష్కరణ గావించుచు చేసిన ప్రసంగము కాంగ్రెస్ కార్యకర్తలకు కర్తవ్యమును ప్రబోధించుచున్నది. మహాసభలకు అధ్యక్షత వహించుచు శ్రీ పళ్ళంరాజుగారు సమగ్రమైన ప్రసంగము గావించియున్నారు. తమ ప్రసంగములో వారు "……స్వార్థ ప్రయోజనాల కొరకు ప్రాకులాడు వ్యక్తుల సంఖ్య పెరుగుచున్నది. ఈవ్యక్తులు కుల, మత, ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టిసంఘాభివృద్ధినినిరోధించుచున్నారు. కాంగ్రెస్ మూలసూత్రాలను పాటించని వారు కాంగ్రెస్‌లో ప్రవేశించి, సంస్థను బలహీనపరచు ప్రమాదమును తొలగించవలెను. స్వాతంత్ర్యోద్యమమునందువలెనే దేశాభివృద్ధి కొరకు యీనాడు కాంగ్రెస్ వాదులు క్రమశిక్షణతో, ఐకమత్యముతో తమ విధ్యుక్తధర్మమును నిర్వహించవలసి యుండును" అని ఉద్ఘాటించినారు. సభలకు ప్రారంభోత్సవము గావించిన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కుల, మత, భాషా విద్వేషాలను తీవ్రముగా నిరసించి, సంస్థను పటిష్టము చేయవలెనని కాంగ్రెస్ వాదులను కోరినారు.

ఈ సభలలో ముఖ్యమైన రాజకీయ తీర్మానాలు ఆమోదించబడినవి. అంతర్జాతీయ రంగములో చైనా, పాకిస్తాన్ దురాక్రమణలను నిరసించు తీర్మానము, దేశీయ వ్యవహారాలలో జాతీయసమైక్యతను ఉద్ఘాటించు తీర్మానము, జనరల్ యెన్నికలకు సంబంధించిన తీర్మానము వీనిలో ముఖ్యమైనవి. ఈ తీర్మానాలను ప్రతిపాదించుచు, బలపరచుచు చేసిన ప్రసంగాలు గమనించదగియున్నవి. ఈ తీర్మానాలలో ఆంధ్రమహాజనులకు ముఖ్యాతి ముఖ్యమైనది నదీజలాల కుసంబంధించిన తీర్మానము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అలూరి సత్యనారాయణరాజుగారు యింతకు పూర్వము బహుపర్యాయములు ఉద్ఘాటించిన అభిప్రాయాలకు అనుగుణముగా యీతీర్మానము రూపొందించబడినది. ఆంధ్రప్రభుత్వము నదీజలాల విషయములో అనుసరించుచున్న విధానమును అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు యీ సభలలో బలపరచుచు ప్రసంగించుట ముదావహము.

ఈ సభలకు ముందుగాను, సభలలోను, ఆంధ్ర నాయకులు కాంగ్రెస్ వర్గాలలో ఐకమత్య సాధనజరిగినదని ఉద్ఘాటించియున్నారు. ఆంధ్ర మహాజనులకు, విశేషించి కాంగ్రెసు వాదులకు యీ ఉద్ఘాటన సంతోషకరమైన సంగతి. రాబోవు కొన్ని నెలలు మన రాజకీయ రంగములో ముఖ్యాతి ముఖ్యమైనవి. ప్రస్తుతము ప్రకటితమైన ఐకమత్య సాధనకు రాబోవు అయిదారు నెలలు అగ్నిపరీక్షవంటివి ఈ పరీక్షలో కాంగ్రెస్ నాయకత్వము ఉత్తీర్ణతను పొందగలదని విశ్వసించుచున్నాము. రాష్ట్రశ్రేయస్సుకు, జాతిక్షేమానికి అనుగుణముగా భవిష్యత్తులో పురోగమించుట జరుగగలదని విశ్వసించుచున్నాము.

ఖమ్మం తాలూకాలో తిరిగి కమ్యూనిస్టుల దురంతాలు

కాశిరాజు గూడెంలో హరిజనుని హత్య

(స్వ.వి.)

ఖమ్మం, జూన్ 21

ఖమ్మంతాలూకాలో కమ్యూనిస్టు పార్టీ హింసాకాండ తిరిగి తారస్థాయినందు కొంటూ వున్నదని, యీ నెల 17 న ఈ తాలూకా కాశిరాజు గూడెంలో జరిగిన ఒక కాంగ్రెస్ కార్యకర్త దారుణహత్య ఋజువు చేస్తున్నది.

లోగడ కాశిరాజు గూడెం గ్రామ ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీలో వుండి పనిచేసిన తోళ్ళ వెంకయ్య అనే హరిజన కార్యకర్త ఆప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ జరుపుతున్న దుండగాలను నిరసిస్తూ పార్టీకి రాజీనామా యిచ్చి ఒక సంవత్సరం క్రితం కాంగ్రెస్‌లో చేరి సభ్యత్వం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ సభ్యత్వం పుచ్చుకున్న నాటినుండీ, క్రమశిక్షణకు కట్టుబడి అత్యంత విశ్వాసంగా కాంగ్రెస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో కాంగ్రెస్ బలపడడానికి చాలా దోహదం యిచ్చారు.

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ నాయకులలో– ఒకరైన శ్రీ మంచికంటి రామకిషన్‌రావు స్వగ్రామం యిది. యిటీవల యిక్కడ జరిగిన గ్రామ పంచాయతీ యెన్నికలలో శ్రీ వెంకయ్య తదితర కార్యకర్తల తీవ్రకృషి ఫలితంగా, కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకత్వమే పరాజితమై గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ వశమైంది. ఈ సంఘటన నాటినుండి తోళ్ళ వెంకయ్యను అనేక విధాలా హింసించడానికి వీలైనప్పుడల్లా కమ్యూనిస్టులు ప్రయత్నిస్తూనే వున్నారు.

ఈ నెల 15 వ తేదీ రాత్రి గ్రామములో ఒక జాతర జరుగుతూన్న సందర్భంగా, కొందరు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ముఠాగా వచ్చి, నిద్రిస్తూన్న వెంకయ్యను నిర్బంధంగా జాతర ఉత్సవంలో పాల్గొనుటకు ఆహ్వానించి తీసుకొని వెళ్ళి, ఊరి బయట చిత్రవధ చేశారు. అనంతరం ఉదయం వెంకయ్యను వెదకడానికి గ్రామస్తులు యత్నించగా ఊరిబయట రక్తపు మడుగూ, దౌర్జన్యం జరిపిన గుర్తులూ, ఊడిపోయి పడివున్న దంతాలూ కనిపించిన మీదట ఈ సంఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేయబడింది.

వ్యక్తికోసం పోలీసులు అన్వేషించిన ఫలితంగా కాశిరాజుగూడెంకు సుమారు మూడుమైళ్ళ దూరంలో వున్న వెంకటాయ పాలెం గ్రామం బయట ఒక మోటబావిలో ఇతని శవం బయటపడింది. తలమీద ముఖంమీద గొడ్డలితో నరికిన తీవ్రమైన గాయాలున్నాయి. రెండు కాళ్ళూ చీలమండల వద్ద గొడ్డలితో కొంకులు తెగచేయబడి నానారకంగా చిత్రవధ చేయబడినట్లు కనిపించింది. పోలీసులు శవాన్ని ఆస్పత్రికి చేర్పించి, నేరస్తుల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

హత్య జరిగిన రాత్రిపూట యింటికి వచ్చి వెంకయ్యను పిలుచుకొని వెళ్ళిన వ్యక్తులు పరారీలో వున్నట్లు తెలుస్తున్నది. యీ హత్యోదంతం స్థానిక ప్రజలలో తీవ్రమైన భయోత్పాత సంచలనాన్ని కలిగిస్తున్నది.

టోకియోలో వేసవి ఒలంపిక్ ఆటలు

ఏథెన్స్, జూన్ 21

1964 వేసవి ఒలంపిక్ ఆటలు టోకియోలో అక్టోబర్ 11నుండి 25 వరకు జరుగుతవి.

అక్టోబర్ 11 ఆదివారంనాడు ఆటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది. మంగళవారం అక్టోబర్ 13 నుండి ఆటలపోటీలు ప్రారంభమవుతవు.

— —

ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన 4 వ తరగతి ఉద్యోగుల అసాధారణ సమావేశము యీనెల 22 వ తేదీ సాయంత్రం యూనియన్ కార్యాలయంలో శ్రీజి. వెంకటస్వామి అధ్యక్షతన జరుగుతుంది.

టెలివిజను ద్వారా విద్యాకార్యక్రమాలు

రసాయనశాస్త్రాధ్యాపకులగోష్ఠి

న్యూఢిల్లీ, జూన్ 21

టెలివిజనుద్వారా రసాయనశాస్త్రాన్ని బోధించేవిషయాన్ని గురించిచర్చించేందుకుగాను రసాయన శాస్త్రాధ్యాపకుల గోష్ఠి 19వ తేదీన యిక్కడ ప్రారంభమయింది. కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ నవాబ్‌సింగ్, ఆకాశవాణి డైరెక్టరు జనరలు, శ్రీ జె. సి. మాథుర్ యీ గోష్ఠికి హాజరయ్యారు. ఢిల్లీలో హయ్యర్ సెకండరీ పాఠశాలలలో పనిచేస్తున్న సుమారు 90 మంది రసాయనిక శాస్త్రాధ్యాపకులు యీగోష్ఠికి హాజరయ్యారు.

ఢిల్లీ విద్యాశాఖడైరెక్టరు కార్యాలయం తోడ్పాటు తోనూ, అమెరికా ఫోర్డుఫౌండేషను సంస్థ సహాయముతోనూ ఆకాశవాణి ఏర్పాటుచేస్తున్న గోష్ఠులలో యిది రెండవది. భౌతిక విజ్ఞానాన్ని గురించిన తొలి గోష్ఠికి యీనెల 13వ తేదీన కేంద్ర సమాచార రేడియోశాఖామంత్రి డాక్టరు వి. వి. కేస్కర్ ప్రారంభించారు.

ఫోర్డుఫౌండేషను బృందముసాయకులూ, ఫ్లారిడా విశ్వవిద్యాలయంలో టెలివిజనుశాఖ డైరెక్టరూ అయిన డాక్టరు కెన్నెత్ క్రిస్టియన్సన్, వాషింగ్టన్ కౌంటీ పాఠశాలల సూపరింటెండెంటు డాక్టరు విలియమ్ బ్రిమ్ ఈ గోష్ఠిలో ప్రసంగిస్తూ టెలివిజను ఉపయోగాలను గురించి ప్రస్తావించారు.

విద్యాబోధన సాగించడానికి టెలివిజను ఒక సాధనము మాత్రమే అనీ, అందువల్ల అధ్యాపకులను ఉద్యోగాలలోంచి తొలగించడము జరగదనీ, ఆకాశవాణి డైరెక్టరు జనరలు, శ్రీ జె.సి. మాథుర్ అధ్యాపకులకు హామీ యిచ్చారు.

ఈ గోష్ఠి ఒక వారం రోజులపాటు సాగుతుంది.

చేనేత కార్మిక సంఘాల లీనీకరణ వ్యవహారం

సోమప్ప ప్రకటనకు ప్రగడ కోటయ్య ఖండన

విజయవాడ, జూన్ 21

విజయవాడ ఆంధ్ర చేనేత కార్మికుల సహకార సంఘమును అపకీర్తిపాలు జేయుటకు రాయలసీమ మిల్లుల మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. సోమప్ప ప్రయత్నించుటను ఆంధ్ర చేనేత కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఎం. ఎల్. ఏ. తీవ్రముగా ఖండించారు.

శ్రీ సోమప్ప తనతప్పులను కప్పుకొనుచు యితరులపై నిరాధార ప్రకటనలు చేయుట యందలి యుద్దేశమేమిటో అర్థము కావటము లేదని శ్రీ కోటయ్య ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రములోని రెండు అపెక్సు చేనేత కార్మికుల సంఘాల లీనీకరణను గూర్చి ప్రస్తావించి రాష్ట్రమంతటికి ఒకే ఒక సహకార సంఘాన్ని కలిగియుండుటకు ప్రస్తుతమున్న రెంటిని లీనీకరణ చేయాలని శ్రీ సోమప్ప, ఆయన సహచరులు చేసిన ప్రతిపాదనకు తేడాయుందని, ఒకే ఒక సహకార సంఘాన్ని రాష్ట్రమంతటికీ యేర్పాటు చేయుటకు ఒకే ఒక సహకార సంఘాల చట్టమవసరమని, అట్టి చట్టము యెప్పుడు అమలులోకి వస్తుందో యెవరికీ తెలీదని, నిజానికి ప్రస్తుత హైదరాబాదు అపెక్సు సంఘాన్నిరద్దుచేసి ఆంధ్ర అపెక్సు సంఘాన్ని రాష్ట్రమంతటికి వర్తింప చేయాలని రిజర్వు బ్యాంకు అభిప్రాయపడిందని శ్రీ కోటయ్య ప్రకటనలో యుంది.

అలహాబాద్‌లో ముగ్గురికి గాయాలు

ఊరేగింపుపై ఇటుకలు, సోడా బుడ్లు

అలహాబాద్, జూన్ 21

కాటా ప్రాంతంలో మొహర్రం సందర్భంగా తీయబడిన ఊరేగింపుపై ఇటుక పెళ్లలు, సోడాబుడ్లు వేయడం వల్ల ఇద్దరు గాయపడినారు. ఈ సంఘటన జరిగిన తర్వాత ఇదే ప్రాంతంలో మరొకరు బల్లెంతో పొడవబడినారట. గాయపడిన ఈ ముగ్గురు సివిల్ ఆస్పత్రిలో చేర్పబడినారు. ఈ సందర్భంగా ఆరుగురు పోలీసులచే అరెస్టు చేయబడినారు.

1947 పారిశ్రామిక వివాదాల చట్టం అమలు పరచడానికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మోటారు రవాణా సర్వీసును 1961 జూన్ 27 నుంచి మరో ఆరువెలలవరకు ప్రజావినియోగ సర్వీసుగా ప్రభుత్వము ప్రకటించింది.

"ఉన్నత జీవనప్రమాణాల సాధనకు కృషి చేయండి"

గొల్లపూడి బ్లాకు ప్రారంభోత్సవంలో ప్రణాళికామంత్రి హితవు

విజయవాడ, జూన్ 21

"ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, పాఠశాలలు, వైద్యసదుపాయం ఎంత అవసరమో కుటుంబాల ఆదాయాన్ని పెంపొందించడం, అధికోత్పత్తి సాధన, అంగబలాన్ని వినియోగించడం, నిరుద్యోగ నిర్మూలన మొదలయినవికూడా అంతకుమించిన ప్రాధాన్యం గలవి. వీటికి శాశ్వత పరిష్కారాన్ని సాధించి గ్రామాలలో ఉన్నత జీవన ప్రమాణాల సాధనకు కృషి చెయ్యాలి" అని ఇక్కడకు 5 మైళ్ళ దూరంలో గల గొల్లపూడి పూర్వాభివృద్ధి కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్ర సమాచారప్రణాళిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తెలియజేశారు.

మంత్రివెంట శాసన సభ్యులు శ్రీ కాకాని వెంకట రత్నం, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ శివరామ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ రావు, కె.వేపా తదితర అధికార అనధికారులు గొల్లపూడి వచ్చారు. రు. 20 వేల ఖర్చుతో తయారయిన మంచినీటి సరఫరా కేంద్రాన్ని మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభించారు. తరువాత పూర్వాభివృద్ధి కేంద్రప్రారంభోత్సవం జరిగింది. సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ బహద్దూర్ అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ కాకాని వెంకట రత్నం గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గొల్లపూడి పంచాయతీ అధ్యక్షులు శ్రీ బొమ్మిశాని కృష్ణమూర్తి మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ శివరామ ప్రసాద్ అభివృద్ధికేంద్రాలవుద్దేశాన్ని తెలియజేసి గ్రామస్థులు ఐకమత్యముతోను, సహకారంవల్లను తమకుకావలసిన వసతులను చేకూర్చుకొనాలని అన్నారు.

శాసనసభ్యులు శ్రీ కాకానివెంకట రత్నం మాట్లాడుతూ గొల్లపూడిబ్లాకులోని గ్రామాలకు సరైన రహదారులు లేవనీ, కొన్ని గ్రామాలకు బుడమేటి నీటి ముంపు ప్రమాదం కలదనీ అన్నారు. ప్రజలు, ప్రభుత్వోద్యోగులు కష్టించి పనిచేసినట్లయితే గ్రామాలలో తగు సదుపాయాలను కల్పించవచ్చుననీ అందుకు ఉత్సాహం, కార్యదీక్ష ఎంతయినా అవసరమనీ శ్రీ వెంకట రత్నం తెలియజేశారు. మంత్రిత్యోళిని వెలిగించి అభివృద్ధి కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ ప్రణాళికా మంత్రి ఆ గ్రామానికి అత్యవసరమయినమంచినీటిసరఫరా ఏర్పాటుచేసికొన్నందుకు అభినందిస్తున్నానన్నారు.

రాష్ట్రమంతా 445 బ్లాకులుగావిభజింపబడింది. ఇప్పటికి దాదాపు 280 బ్లాకులు పనిచేస్తున్నవి. 1958 అక్టోబరునాటికి మిగిలిన కేంద్రాలు పూర్తికాగలవు. 1952 అక్టోబరులో ప్రారంభమయిన సమాజాభివృద్ధి కార్యక్రమం 1959 నవంబరులో పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల స్థాపనద్వారా విప్లవాత్మకమయిన మార్పునొందింది. ప్రజలు ఈ కార్యక్రమాలను తమవిగా భావించి ఎంతవరకు సహాయ సహకారాలను అందజేస్తే అంతవరకు జయప్రదం కాగలవు. పూర్వాభివృద్ధి కేంద్రదశలో గ్రామాల ఆర్థిక స్థితిగతులను, లభించే ఒనరులను సమీకరించి నిర్మాణాత్మక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయండి. ఈనాడు గ్రామాలలో రోడ్లు, పాఠశాలలు, వైద్యసదుపాయాలు మాత్రమేగాక పేదకుటుంబాల ఆదాయాన్ని పెంపొందించడం, అధికోత్పత్తిసాధన, అంగబలాన్ని వినియోగించడం, నిరుద్యోగ నిర్మూలన మొదలయినవాటికిఅత్యంతప్రాధాన్యమివ్వాలి. అందుకు మార్గాలను గ్రామస్థులే అన్వేషించి ఉన్నత జీవన ప్రమాణాల సాధనకు కృషి చెయ్యాలి అని శ్రీ రంగారెడ్డి తెలిపారు.

వికేంద్రీకరణ విధానం మరింత సమర్థవంతంగా అమలుజరిగేటందుకు రాష్ట్రంలో బల్వంతరాయ్ మెహతా నాయకత్వాన ఒక కమిటీ ఏర్పడనున్నదనీ, నూతన పంచాయతీ చట్టములో గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామస్థులందరి సలహా, సంప్రదింపుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందనీ మంత్రి తెలియజేశారు. అనుభవం గడించిన కొద్దీ స్థానిక సంస్థలకు విశేషాధికారాలు రాగలవన్నారు. కృష్ణా కలెక్టరు డాక్టర్ వేపా, శాసన సభ్యులు శ్రీ పేట బాపయ్య, పరిషత్తుసభ్యులు శ్రీ ఇ. బాలవీరరాఘవయ్య, కంచికచర్ల సమితి అధ్యక్షులు శ్రీ అడ్డుమిల్లి సూర్యనారాయణ బ్లాకు అధికారి శ్రీ డి. చింతాలు కూడ ప్రసంగించారు. గొల్లపూడి బ్లాకు ప్రతినిధి శ్రీ పెదర్ల వెంకటసుబ్బయ్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

గొల్లపూడి బ్లాకులో కొండపల్లి, కంకిపాడు, విజయవాడ ఫిర్కాల్లోని గ్రామాలు 40 గలవు. బ్లాకు జనాభా సుమారు 65 వేలు. దీనితో కృష్ణా జిల్లాలో రెండు పూర్వాభివృద్ధి కేంద్రాలు, 17 పంచాయతీ సమితులు పని చేస్తున్నవి.

కాంగ్రెస్‌లో క్రమశిక్షణ

పాటించని వారిని శిక్షించాలన్న అనధికార తీర్మానం ఆమోదం

కేశవనగర్ (భువనగిరి), జూన్ 21

నిన్న భువనగిరిలో జరిగిన కాంగ్రెస్ రాజకీయ మహాసభలకు చెందిన విషయ నిర్ణయ సభలో కాంగ్రెసు సంస్థలో క్రమశిక్షణను పాటించాలన్న అంశంపై శ్రీకాకుళం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ ఎం. ఎల్ ఏ ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. శ్రీయుతులు గోకా రామలింగం, బాపిరెడ్డి తీర్మానాన్ని బలపరుస్తూ సమావేశములో ప్రసంగించారు.

తీర్మానంలో, కాంగ్రెసు విధానాలుగా ప్రకటించబడ్డ సహకార వ్యవసాయం, భూగరిష్ఠ పరిమితులు, మద్యనిషేధం పంచాయతీ రాజ్యములను బహిరంగంగా వ్యతిరేకించిన కాంగ్రెసు వాదులపై కఠినచర్య తీసుకోవాలని, వల్పే జనరల్ ఎన్నికలలో పోటీ చేయడానికి పార్టీ టిక్కెట్లు యివ్వరాదని రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి విజ్ఞప్తి చేయబడినది.

తెలుగు భాషా బోధన కేంద్రం

ఖమ్మంలో జిల్లా కలెక్టరుచే ప్రారంభోత్సవం

(స్వ.వి)

ఖమ్మం, జూన్ 21

స్థానిక ప్రభుత్వ మల్టిపర్‌పస్ హైస్కూల్‌లో యీ నెల 14 వ తేదీ సాయంత్రం ఏర్పాటు చేయబడుతున్న ప్రభుత్వోద్యోగులకు తెలుగు భాషా బోధన- శిక్షణ కేంద్రమునకు జిల్లా కలెక్టరు శ్రీ నటరాజన్ ప్రారంభోత్సవం చేశారు.

ఖమ్మం తహశీల్దారు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖాధికారి ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ శాంసన్ రామకృష్ణయ్యగారు పరిచయ వాక్యాలు తెలిపారు కలెక్టరు శ్రీ నటరాజన్ ప్రసంగిస్తూ తాము తెలుగు భాషను నేర్చుకొనిన పద్ధతిని వివరించారు. అలాగే పట్టుదలతో, భాషాతృష్ణ కలిగి ఉద్యోగులంతా తెలుగుభాషను అభ్యసించ ప్రారంభిస్తే రెండు సంవత్సరాలలో తమ ఆఫీసు పనిని ఇతరుల సహాయం లేకుండా నిరంతరాయంగా నెరపుకొనవచ్చునన్నారు

ఖమ్మం పట్టణంలో రెండు శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయబడినవి. వేరొకటి నయాబజారు హైస్కూలులో ఏర్పాటు చేయబడింది. ఈ కేంద్రాలకు అధ్యాపకులుగ ఉపాధ్యాయులు శ్రీయుతులు కల్వల రాజారావు, వి రంగారావు నియమించ బడినారు.

వికలాంగులకు స్కాలరుషిప్పులు

కేంద్ర ప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ, జూన్ 21

అంధులూ, బధిరులూ, వికలాంగులూ అయిన విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం సాగించడానికీ లేదా సాంకేతిక వృత్తి శిక్షణ పొందడానికీ స్కాలర్ షిప్పులివ్వాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ స్కాలర్ షిప్పులు మామూలుగా 1961-62 విద్యాసంవత్సరానికే యివ్వబడతాయి. అయితే, శిక్షణ పూర్తిచేసుకునేటంతవరకూ స్కాలర్ షిప్పులను కొనసాగించవచ్చు.

తలిదండ్రుల సంపాదన నెలకు వెయ్యిరూపాయలకు మించని విద్యార్థ

నగర వార్తలు

డిసెంబరు 30 న పబ్లిక్ సెలవు

బ్యాంకు అకౌంట్లను సంవత్సరము ఆఖరుకు మూసివేసేరోజు గనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1961 డిసెంబరు 30 (శక సంవత్సరం 1883 పుష్యమి 9) తేదీ శనివారం పబ్లిక్ సెలవుగా ప్రభుత్వం ప్రకటించింది.

ఆరోగ్యంపై త్రైమాసిక పత్రిక

మూడు నెలలకొకసారి "ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య సమీక్ష" అనే పేరుతో ప్రజారోగ్యశాఖ డైరెక్టరు ఒక పత్రికను ప్రచురించడానికి ప్రభుత్వము అనుమతి నిచ్చింది.

వినిమయధరలసూచీ సంఖ్యలు

ఏప్రిల్ నెలతో పోలిస్తే మే నెల వినిమయ ధరల సూచీ సంఖ్యలు(ఆధారం 1948 ఆగస్టు నుండి 1944 జూలై వరకు = 100) హైదరాబాదు నగరములో మార్పు లేకుండానూ 210, వరంగల్ లో 228 నుంచి 230 కు నిజామాబాదు కేంద్రంలో 226 నుంచి 227 కు పెరిగాయి.

పుస్తకాల స్వాధీనం

లహోరుకు చెందిన మాలిక్ మహమదు ఉమర్ చే ప్రచురించబడి, రాబోహాలోని జియా-ఉల్-సలామ్ ప్రెస్‌లో ముద్రితమై, ఆబు-ఉల్-అమన్ అమృత్‌సారి రచించిన "పాకిస్తాన్-కె-గురుద్వారే" అనే గ్రంథ ప్రతులన్నీ స్వాధీనంచేసుకున్నట్టుజారీ చేసిన పంజాబు ప్రభుత్వ ప్రకటన ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో పునర్ముద్రితమవుతుంది.

జయపూర్‌లో క్రిస్నిక్ సింగ్ ముద్రణాలయంలో ముద్రించబడి ధర్మేంద్రదేవ్ శర్మ-ధర్మ-చే రచింపబడిన "భారత్ కేదో మహాత్మా"అనే హిందీ పుస్తకం తొలిభాగం ప్రతులన్నిటినీ స్వాధీనంచేసుకుంటున్నట్లు జారీచేసిన ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ ప్రకటనఆంధ్ర ప్రదేశ్ గజెట్‌లో పునర్ముద్రితమవుతుంది.

విద్యానగర్ పనితామండలి నూతన కార్యవర్గం

గతఆదివారమునాడు విద్యానగర్ గాంధినికేతన్‌లో కె. శ్రీమతి చంద్రిగారి అధ్యక్షతన పనితామండలి సమావేశము జరిగినది.గాంధినికేతన్ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ఎస్. పెమ్మరాజు, శ్రీయస్. రామస్వామి, కుమారి బి. విజయలక్ష్మిగార్లు పనితామండలి నిర్వహణనుగూర్చి ప్రసంగించిరి. ఈదిగువ కార్యవర్గము ఎన్నుకోబడినది.

అధ్యక్షులు:- శ్రీమతి కె. చంద్ర, కార్యదర్శి శ్రీమతి పి.రాధాకుమారి, కోశాధికారి:- సి. హేచ్. సావిత్రి, ఉపాధ్యక్షులు బి.విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి:- టి. మీనాక్షి మరి ఇరువురి సభ్యులతో 1961-62 సం. కార్యవర్గము ఏర్పాటుఅయినది. కార్యదర్శి శ్రీమతి పి.రాధాకుమారిగారి వందన సమర్పణతో సభ దిగ్విజయముగా ముగిసినది.

కాంగోలో పనిచేసే సైనికులకు సమితి పథకం

న్యూఢిల్లీ, జూన్ 21

కాంగోలో పనిచేసే సైనికుల నిమిత్తం ఐక్యరాజ్యసమితి ఒక పథకాన్ని ఏర్పాటు చేసింది. కాంగోలో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోపనిచేస్తున్న మన సైనిక సిబ్బంది ఈ పథకాన్ని ధరించవచ్చునని భారత ప్రభుత్వము నిశ్చయించింది. సమితిపథకం వర్తులాకారంలో ఉంటుంది; సమితి చిహ్నం దానిపై ముద్రితమైఉంటుంది. "యు. ఎన్". అనే అక్షరాలుకూడా వ్రాసి ఉంటాయి. కాంగోలో సమితి ఆధ్వర్యంలో కనీసం మూడు నెలల పాటు పనిచేసిన భారతీయ సిబ్బందికి అందరికీ ఈ పతకాలు బహూకరిస్తారు.

సమితిఅత్యవసర సైన్యం(గాజా)లో పనిచేసిన మన సిబ్బందికి సమితిఇలాగే పతకాలు ఇస్తోంది. లెబనాన్‌కుసమితి పరిశీలకబృందంతో వెళ్ళిన మన ఆఫీసర్లకు కూడా, సమితి పతకాలు బహూకరించబడినాయి.

...—...

బద్రీనాథ్ బస్సు ప్రమాదంలో 5 గురు ఆంధ్రయాత్రీకుల మృతి

నైనీతాల్, జూన్ 21

ఈనెల 18 న బ్రదీనాథ్ వెళ్ళే యాత్రీకుల బస్సు ప్రమాదానికి గురైంది. ఆ బస్సు ప్రమాదములో మరణించిన 29 మందిలో 24 గురు రాజస్థాన్‌కు చెందినవారు. మిగతా 5గురు విశాఖపట్టణానికి చెందినవారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

కమాండర్ వర్క్సు ఇంజనీర్, పోర్టుసెంట్ జార్జి మద్రాసు-9 సికింద్రాబాద్ లేక్ లైన్స్‌లోని ఇతరశ్రేణులు మరియుఫోలోవర్స్ క్వార్టర్లకుఅదనపు నిర్మాణములు/మార్పులు చేయుటకు ఆమోదించిన కంట్రాక్టర్ల ఎమ్ ఇ ఎస్ జాబితాలో చేర్చబడిన కంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 3 75 లక్షలు టెండరు డాక్యుమెంట్ల కొరకుదరఖాస్తులు 30-6-61 వరకుపై వారికి అందజేయవలెను. ఎమ్ ఇ ఎస్ జాబితాలో లేని కంట్రాక్టర్లు తమ దరఖాస్తుల వెంట అనుభవము, ఆర్థిక మార్గములు మరియు ఇన్‌కంటాక్స్ సర్టిఫికెట్లు జతపరుచవలెను.

DA-281(1)/61

ఆంధ్ర ప్రదేశ్
ముస్లిం వఖ్ఫ్‌బోర్డు
16-6-1961 తేదీ ప్రకటనకు

సవరణ

పై తేదీలో 2వ పేజీలో ప్రచురించిన ముస్లిం వఖ్ఫ్‌బోర్డు ప్రకటనలో 10 నెంబరులో వున్న 50పదములను 40 పదములుగాను, (11) దానిలో నిమిషమునకు 100 పదములుగాను (20) ఇంజనీర్ పదవిలో బి ఇ (సివిల్) అని సవరించనైనది.

బోర్డు కార్యదర్శి.

వివేకవర్ధిని ఎడ్యుకేషన్ సొసైటి

గౌలిగూడ, హైదరాబాద్ (ఆం.ప్ర)

నగర కేంద్ర ప్రదేశములో

ఇంగ్లీష్ మీడియంలో పసిపిల్లల తరగతులు

త్వరలో ప్రారంభించబడును.

వివేకవర్ధిని ఎడ్యుకేషన్ సొసైటీచే నిర్వహించబడును.

సరసమైన ఫీజులో మంచి అవకాశము

సీట్ల రిజర్వుకు దిగువ వారికి దరఖాస్తులు పంపండి.

(ఆర్. బి. మధేకర్)
(గౌరవ కార్యదర్శి)

(A A)

14 వ సంయుక్త వారం!

జెమిని వారి

యుంఘుట్

(హిందీ)

తా: రాయ్, ఆపాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, లక్ష్మీయలాల్, మినో ముంతాజ్.

బసంత్ - హైదరాబాద్
(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శుక్రవారం జూన్ 23

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 పద్మాగోపాలకృష్ణన్, 7-40 గాంధీకథ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ, రాగ్ తాన్ పురి, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడనుండిరిలే), 1-00 స్త్రీలకు (హిందీ), 1-30 కు మార్ పీస్సే: ఖయాల్ భింపలాసి, 1-50 తె-వా, 2-00 తుమ్రీ, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వివరె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గాంధీకథ, (హిందీ). 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం-వా. 9-15 ఉ. వా, 9-30 నాటిక, (విజయవాడ నుండి రిలే), 9-45 ఉపాంధ్రూ:సిక్ భజన్ 10-00 కు మార్ పీస్సే: ఖయాల్, అపనీ పసంద్, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42 02 మీ [7140 కిలోసై]

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 పద్మాగోపాలకృష్ణన్, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వీణ: నిలయ విద్వాంసుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 విజయవాడ వలె, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభోదయం, 6-40 భక్తి రంజని, (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె 7-40 గాంధీకథ, (హైదరాబాద్ నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 జి. కనకవల్లి: వయొలిన్, 1-30 ఆకాశవాణి వాద్యబృందం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15మట్నూరి కృష్ణారావుగారిని గురించిన జ్ఞాపకాలు ప్రసంగము, రావూరి వెంకట సత్యనారాయణ రావు, 9-30 తల్లికోట, చారిత్రక నాటిక, రచన: విజయమూరి శివరామరావు, 9-45 జి. కనకవల్లి: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం

హైదరాబాద్, జూన్ 21

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘము వచ్చే సమావేశం జూలై 3 వ తేదీ సాయంత్రం 4 గంటలకు అసెంబ్లీ హాలులో జరుగుతుంది. సమావేశం 4, 5 తేదీలలో కూడా కొనసాగవచ్చు.

శ్రీశంకరన్‌కు వీడ్కోలు

విజయవాడ, జూన్ 21

ఆకాశవాణి విజయవాడ కేంద్రము అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్ శ్రీ టి. శంకరన్ పింఛను తీసుకు వెళుతున్న సందర్భంలో శ్రీ కనకదుర్గకళాసమితి వారు మొన్న సాయంత్రం బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో అల్పాహార విందు చేసి వీడ్కోలు ఇచ్చారు. శ్రీ మాజేటి. రామమోహనరావు (సమితి అధ్యక్షులు) అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కిడాంబి చక్రవర్తి, నీలంరాజు వేంకట శేషయ్య ప్రభృతులు ప్రసంగించారు.

నూతనముగా అసిస్టెంటు స్టేషన్ డైరెక్టరుగా వచ్చిన శ్రీ మణిబాల సుందరంకూడా ఈ సమావేశములో పాల్గొన్నారు.

శ్రీ శంకరన్ సమితికి విజ్ఞాపనం చిత్రపటం బహూకరించారు.

శ్రీ డి. కృష్ణమూర్తి అభినందనలు తెలిపారు.

రాష్ట్రంలో విద్యాభివృద్ధి

1958-59వ సంవత్సరం నివేదిక

హైదరాబాద్, జూన్ 21

ఆంధ్రప్రదేశ్ మొత్తంలో 1957-58వ సంవత్సరంలో విద్యాసంస్థలు 33,703 ఉండగా 1958-59వ సంవత్సరాంతం నాటికి వాటిసంఖ్య 35,286కు పెరిగినట్టూ, యీ సంవత్సరంలో విద్యార్థి, విద్యార్థినులసంఖ్య 33,15,717 ఉండగా అంతక్రితం సంవత్సరంలో 31,99,351 ఉన్నట్టు రాష్ట్ర విద్యాభివృద్ధికి సంబంధించిన 1958-59వ సంవత్సరపు నివేదికనుబట్టి తెలుస్తున్నది

1958-59వ సంవత్సరారంభంలో ప్రాథమిక పాఠశాలలసంఖ్య. వాటిలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినుల సంఖ్య వరుసగా 28,127;23 18,774లు ఉండగా, ఆసంవత్సరాంతానికి ఆసంఖ్యలు వరుసగా29,012, 28 33,728లకుపెరిగింది.

1958 59వసం॥లో కొత్తగా బేసిక్ పాఠశాలలను తెరవడంలో గమనార్హమైన అభివృద్ధి కానవచ్చింది. గడచిన సం॥లో 8 ప్రీ-బేసిక్ పాఠశాలలు, 1668 జూనియర్ బేసిక్ పాఠశాలలు, 198 సీనియర్ బేసిక్ పాఠశాలలు ఉండగా ఈసంవత్సరానికి వాటిసంఖ్యవరుసగా 14, 2,118, 277లకు పెరిగింది. ఒక పోస్టు బేసిక్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 10నుంచి 27కు పెరిగింది. మొత్తం బేసిక్ పాఠశాలలో 1,91,707 మంది బాలురు, 94,486 మంది బాలికలు చదువుచున్నారు.

1957-58వ సం॥లో సెకండరీపాఠశాలలు 1830 ఉండగా 1958-59లో 1459 ఉన్నాయి. ఈ సంవత్సరం 9ఉన్నత పాఠశాలలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చారు మొత్తం సెకండరీ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలసంఖ్య 1957-58లో 5,16,261 ఉండగా ఆతరువాతి సం॥లో వారిసంఖ్య 5,52,810లకు పెరిగింది.

కళాశాల విద్య

ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న నాలుగుకళాశాలు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఒక కళాశాల మినహా రాష్ట్రంలో యీసం॥లో స్త్రీల కళాశాలలు, పురుషుల కళాశాలల సంఖ్య 57కు పెచ్చింది. మూడు కళాశాలల నిర్వహణను ప్రభుత్వం స్వీకరించింది. ఈ ఏడాది శిక్షణ కళాశాలలేవీ కొత్తగా తెరవబడలేదు. నాన్ బేసిక్ శిక్షణ కళాశాలల సంఖ్య 6. (ఐదు పురుషులవి, ఒకటి స్త్రీలది) వీటిలో 4 పురుషుల కళాశాలలు ప్రభుత్వ నిర్వహణక్రింద నున్నాయి. వీటిలో 472మంది పురుషులు, 182 మంది స్త్రీలు చదువుతున్నారు.

రాష్ట్రంలో రెండు వ్యవసాయ కళాశాలలు, నాలుగు ఇరిజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఇంజనీరింగ్ కళాశాలలలో మొత్తం 2,566 మంది విద్యార్థులుచదువుతున్నారు ఇవిగాక 12 ఇంజనీరింగ్ పాఠశాలలున్నాయి. వీటిలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినులసంఖ్య వరుసగా 3,816,4 ఉంది. ఇక్కడవున్న పది పారిశ్రామిక శిక్షణ సంస్థలలో 2,718 మంది బాలురు, 30 బాలికలు చదువుతున్నారు.

హైదరాబాద్ లోని భద్రుకా కామర్స్ కళాశాల, రాష్ట్రంలోకెల్లా పూర్తిగా కామర్స్ సబ్జెక్టులు బోధించే ఏకైక కళాశాల. కామర్స్ లో డిప్లొమా కోర్సు బోధించే పాఠశాలలు రాష్ట్రంలో మూడు ఉన్నాయి.

రాష్ట్రంలోని రెండు పశువైద్య కళాశాలలలో ఒకటి తిరుపతిలోనూ మరొకటి హైదరాబాదులోను ఉన్నాయి, వీటిలో మొత్తం 612 బాలురు, 4గురు బాలికలు చదువుతున్నారు.

20 పారిశ్రామిక పాఠశాలలు (15 బాలురవి, 5 బాలికలవి) 988 మందివిద్యార్థులకూ, 441మంది విద్యార్థినులకు శిక్షణ గరుపుతున్నాయి. హైదరాబాదు, వాల్తేరులో మొత్తం రెండు న్యాయకళాశాలలున్నాయి. వీటిలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినుల సంఖ్య వరుసగా 1,754, 30 ఉంది. వైద్య (అలోపతి) కళాశాలల సంఖ్య క్రిందటి సం॥లోవలెనే 5ఉంది. ఐతే వాటిలో చదువు విద్యార్థి,విద్యార్థినుల సంఖ్య యీఏడాది వరుసగా 2,184, 495కు పెరిగింది. ఇవిగాక ఆయుర్వేదకళాశాలఒకటి, యునానీ వైద్య కళాశాల ఒకటి ఇక్కడ పని చేస్తున్నాయి.

శిక్షణ పాఠశాలలు

రాష్ట్రంలో 51 నాన్ బేసిక్ శిక్షణ పాఠశాలలు (38 పురుషులవి, 28 స్త్రీలవి) 47 బేసిక్ శిక్షణ పాఠశాలలు (38 పురుషులవి, 9స్త్రీలవి) ఉన్నాయి ఇవిగాక హైదరాబాద్ లోగృహశాస్త్ర శిక్షణ కళాశాల ఒకటిఉంది.

పెంటపాడులోని ప్రభుత్వ పోస్టు గ్రాడ్యుయేట్ బేసిక్ శిక్షణ పాఠశాలలో యీసంవత్సరం 115 మంది స్త్రీలతోసహా 593 మంది బి.ఇడి. విద్యార్థి,విద్యార్థినులుశిక్షణపొందారు.

ఈ సంవత్సరం హైదరాబాద్‌లో వ్యాయామ విద్యాకళాశాలను తెరిచారు. దీనిలో పట్టభద్రులకు వ్యాయామవిద్యలో డిప్లొమాకోర్సు శిక్షణలైన మెట్రిక్యులేట్లకు సర్టిఫికెటుకోర్సు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ రెండుకోర్సులలోను స్త్రీలకూ, పురుషులకు ప్రవేశం లభింపజేయబడుతుంది. రాష్ట్రంలో క్రీడలఅభివృద్ధికై ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్‌ను స్థాపించారు.

దృశ్య, శ్రవణ విద్యావిధానంలోనూ, గ్రంథాలయాలస్థాపనలోనూ, ఎన్ సి సి; ఏ సి సి ల విస్తరణలోను గమనార్హమైన అభివృద్ధి యీసం॥లో సాధించబడినది.

కెనడా డాలర్ విలువ

తగ్గించడానికి నిర్ణయం

అటావా, జూన్ 21

ఎగుమతుల పెంచడానికి దిగుమతుల తగ్గించడానికై కెనడా తన డాలర్ విలువను తగ్గించుటకు నిశ్చయించినటుల కెనడా ఆర్థికమంత్రి, డోనాల్డ్‌ఫ్లెమింగ్ వెల్లడించాడు. ఈతను కెనడా డాలరు విదేశీమారకం రేటుఎంతఉంచబడగలదో ఖచ్చితంగా తేల్చి చెప్పలేదు.

భారతదేశములో బొగ్గుపరిశ్రమ

1961 ఫిబ్రవరి నెల వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 21

1961 ఫిబ్రవరిలో దేశములో 855 బొగ్గుగనులు పనిచేశాయని, వాటన్నింటితో కలిపి రోజుకు సగటున 424741 మంది కార్మికులు పనిచేశారనీ,అంతకు ముందు నెలలో 854 బొగ్గుగనులలో రోజుకు సగటున 412224మంది కార్మికులు పనిచేశారని కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ శాలూకు గనుల చీఫ్ ఇన్‌స్పెక్టరు కార్యాలయము అందచేసిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

పురుషులు పనిచేసే పిట్టులో ఒక్కొక్క పిట్టుకు 1.36 మెట్రికు టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినదనీ, పనిలోకి రానటువంటి కార్మికులశాతం 12.80 అనీ, దేశము మొత్తముమీద వారానికి కార్మికుల సగటు వేతనము 23.14 రూపాయలనికూడా తెలియజేయబడింది.

గ్వాలియర్‌లో కాళిదాస ఉత్సవాలు

హైదరాబాద్, జూన్ 21

మధ్యప్రదేశ్ కళాపరిషత్తు ప్రతి సంవత్సరము గ్వాలియర్‌లో కాళిదాసు ఉత్సవాలను జరుపుతోంది. ఈ సందర్భములో కాళిదాసు రచించిన నాటకాలు, నృత్యనాటకాలు ప్రదర్శించబడుతై. నాటక బృందాలను పంపుతూ యీఉత్సవాలలో ప్రతి రాష్ట్రమూ పాల్గొంటోంది.ఈసంవత్సరము నవంబరులో జరిగే ఉత్సవాలప్పుడు సంస్కృతంలో కాళిదాసు నాటకంగాని లేదా నృత్యనాటకంగాని ఆడటానికి ఒక బృందాన్ని పంపవలసిందిగా మధ్యప్రదేశ్ కళాపరిషత్ ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీని కోరింది. కాబట్టి ఆప్రదర్శన ఇవ్వదలచిన నాటక బృందం వాళ్లెవరయినా రాష్ట్రంలో వుంటే అకాడమీతో సంప్రదించవచ్చు.

కార్మిక సంఘాల నమోదు

హైదరాబాదు, జూన్ 21

రాజమండ్రి హోటలు ఉద్యోగుల సంఘాన్ని భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదు చేశారు. ఈ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీయుతులు కె. నారాయణరావు, ఎల్. వెంకట్రావుగారలు వ్యవహరిస్తున్నారు.

హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ఉద్యోగుల సంఘం కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదైనది. ఈ సంఘానికి శ్రీ ఎ నరసింహం అధ్యక్షుడు, శ్రీ డి. పి అండర్‌సన్ కార్యదర్శి.

కరీంనగరం జిల్లా కోరట్ల, బీడీ కార్మికుల సంఘం కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదు చేయబడింది శ్రీయుతులు కె ఆనందరావు యం. యల్. ఏ; సి ప్రభాకరరావు గారలు యీ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

బ్రిటన్‌లోని యు. ఎస్. విమాన స్థావరాలు

వాషింగ్‌టన్, జూన్ 21

బ్రిటన్‌లోని నాలుగు యు నైటెడ్ స్టేట్సు విమానస్థావరాల మూసివేస్తూ నేడు అధికార ప్రకటన చేయబడగలదని తెలుస్తున్నది.

అందమైన అధునాతన మోడల్
చాల తక్కువ ధర

6 వాల్వ్స్- 5 బ్యాండ్స్
ఎ-సి బ్యాండ్ స్ప్రెడ్

* 11 నుండి 120 మీటర్లకు 4 షార్టువేవ్ బ్యాండ్స్ మరియు 1 మీడియం వేవ్ బ్యాండ్.
* 10"×6" పి. ఎమ్. ఎలిక్ట్రికల్ లౌడ్‌స్పీకర్.
* టుటోన్ లక్కపాలిషుతో వుడెన్ కాబ్స్.
* అధునాతన 'ఇ' వరుసల నావల్ జేస్ వాల్వ్స్.
* ఆకర్షణీయముగా కనుపించును.
* ట్రాపికలైజ్డ్ పరికరములు.
* సంవత్సరం గ్యారంటీ.



PRICE Rs. 370/- RESA MODEL BB5

ఎక్సైజ్‌డ్యూటి మరియు స్థానిక పన్నులు అదనం
ఫోన్: 84890. గ్రామ్స్: అసెంబ్లర్.

రీసా రేడియో హౌస్,
మూసీమ్యాన్షన్,
పోస్టుబాక్స్ 3755, 8/16, మౌంట్‌రోడ్, మద్రాసు-2

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జూన్ 21
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	57-50 61-50
గుజ్జులు ,,	61 00 63-00
నెం 19 నెంబర్లు	58-00 63-00
దొడ్డు బియ్యం	55-00 57-00
గర్కలు	54-00 55-00
నానకరాంలు	61-00 63-00
బంగారుతీగెలు	63 00 65 00
గొట్టెబియ్యం	52-00 54-00
24 నెంబర్లు	64-00 66 50
ఎస్. కె. కె. బియ్యం	64-00 66-00
కొత్తసాంబర్లు	67-00 75-00
పాతసాంబర్లు	69-00 77-00
కుసుమబియ్యం	61-00 62-50
పచ్చజొన్నలు	85-00 86-00
చస్టిజొన్నలు	83-00 86-00
తెల్లజొన్నలు	38-00 40-00
పసుపు	12[illegible]-00 122-0
కందులు పెద్దవి	43-00 44-50
కందులు చిన్నవి	86-00 89-00
మినుములు	55-00 60-00
సెనగలు	45-00 47-50
పెసలు	54-00 61-00
పులవలు	86-00 87-00
తెల్లం	24-00 43-00
మిరపకాయలు	95-00 140-00
చింతపండు	70-00 90-00
పుల్లిగడ్డ	14 00 18-00
యెల్లిగడ్డ	45-00 65-00
తెల్ల నువ్వులు	130-00 145-00
ఆముదాలు	69-00 72-00
దనియాలు	84 00 92 00
కుసుమలు	53-00 57-00
యిలాతిపల్కు-పెద్దది	115-00 118-00
యిలాతిపల్కు-సం॥18	82-00 91-00
ఐస్ సిగోధుమలు	56-00 63-00
శర్బతి గోధుమలు	48-00 55-00
పత్తిగింజలు	82-00 87-00
కందిపప్పు	59-00 60-00
కందిపప్పు చిన్నది	50-00 52-00
సెనగపప్పు	50-00 56-00
మినుపపప్పు	72-00 76-00
పెసరపప్పు	75-00 77-00
పల్కునూనె 10 కిలో	21-94 22-00
కల్నిపిండి	26-00 26-25
అనుములు	37-00 40-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పవచ్చును తెప్పించుకోవచ్చును.

ఆరోగ్య, వైద్యశాఖలమంత్రి

శ్రీ పి ఎత్తిరాజు, జూన్ 21నబయలుదేరి విమానంలో మద్రాసువెళ్ళారు. కేంద్రసాంఘిక సంక్షేమబోర్డు సమావేశానికి హాజరై, 24వతేదీన హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

రెండవ వారము

నేడు

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

ఏ. వి. ఎమ్. వారి

సంఘం

తా: అంజలి, వైజయంతిమాల, ఎన్. టి. రామారావు.

కమల్ టాకీస్
చాదర్ ఘాట్.

పెండరు నోటీసు

1. తేది. 1-10-1961 లగాయతు 2 సంవత్సరములవరకు ఆంధ్రపరియాలోగల పురపాలక సంఘములకు మున్సిపల్ ఫారములు కాంట్రాక్టు డాక్యుమెంటు పరతుల ప్రకారం అచ్చువేసి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 15-7-61 సాయంత్రము 4 గం॥ వరకు యీ క్రింద సంతకము చేసిన వారికి చేరేలాగున పంపవలయును.

2. ప్రతి టెండరులోను టెండరుదారు ధరావతుకుగాను 250 రూపాయలకు ట్రెజరీ రసీదుగాని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రసీదుగాని జతపరచి పంపవలయును, అలాగులేని టెండర్లు స్వీకరింపబడవు.

3. కాంట్రాక్టు డాక్యుమెంట్లున్నూ, అచ్చు వేయవలసిన నమూనా ఫారముల పుస్తకములున్నూ, యీ క్రింద సంతకము చేసినవారి కార్యాలయములో 10-30 గంటల నుండి 5 గంటల వరకు పనిచేయు దినములలో ఏరోజైనా చూడవచ్చును.

4. టెండరుదారు, ఫారముల పుస్తకమైన యెడల ప్రతి యొక్క పుస్తకమునకున్నూ, విడి ఫారములైన ప్రతి వంద ఫారములకున్నూ, రేట్లు ఇవ్వవలయును. సదరు రేట్లు ఫారముల పుస్తకములను కుట్టుట, బైండింగు చేయుట మొదలు గాగల ఛార్జీలు అన్నిటితో కలసి యుండవలయును. ప్రారంభములోగాని, తరువాతగాని ఫారములలోని విషయము సెట్టుచేసి నిలువయుంచుటకు అదనపు రేట్లు కోరరాదు. ప్యాకింగ్ చేసి పంపుటకు ఛార్జీలు ప్రత్యేకముగా ఉదాహరించ వలయును.

5. టెండర్లు అంగీకరించు అధికారము గవర్నమెంటు, ఆరోగ్యవనతి పురపాలక సంఘ శాఖ వారి యందుండును. టెండరు అంగీకరింపబడినట్లు నోటీస్ ఇచ్చిన వారము రోజులలోపల అంగీకరింపబడిన టెండరు దారు కాంట్రాక్టు నిబంధనలను సక్రమముగా జరుపుటకు కాంట్రాక్టుకు సెక్యూరిటీ క్రింద కోరిన ప్రకారం అర్జీరు వేయబడిన పదిహేను వందల రూపాయలు విలువగల గవర్నమెంటు ప్రామిసరీ నోట్లను డిపాజిటు చేసి అవసరమగు కాంట్రాక్టు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. తరువాత వెంటనే సదరు మునిసిపాలిటీలు పంపే ఇండెంట్లు ప్రకారము సప్లయి చేయుటకు తగు ఏర్పాట్లు చేయవలయును.

6. అందజేయబడిన ఏ యొక్క టెండరుగాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు కారణములు చెప్పబడవు.

ఎగ్జామినర్ ఆఫ్ లోకల్ ఫండ్ ఎకౌంట్స్,
ఆంధ్ర ప్రదేశ్
6-1 90, సైఫాబాదు,
హైదరాబాదు - 22

ప్రకటన

హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్యకళాశాల 1961-62వ సంవత్సరానికి ప్రీ-బి. డి. ఎస్. కోర్సులో ప్రవేశాలు

ఉస్మానియా వైద్య కళాశాల దంత విభాగంలో బి. డి. యస్. కు ముందు చదవవలసిన ప్రీ ప్రొఫెషనల్ కోర్సు లో ప్రవేశానికై దరఖాస్తులు కోరబడుతున్నాయి. 1961 జూలై లో కోర్సు ప్రారంభింపబడుతుంది.

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ కొరకు అభ్యర్థులు యీ క్రింద సంతకం చేసిన వారిని లిఖిత పూర్వకంగా కోరుతూ రు. 1/-ని మనియార్డరు ద్వారాగానీ లేదా హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్యకళాశాల ఆఫీసు కౌంటర్ వద్ద రొక్కంగా గాని చెల్లించవలెను దరఖాస్తు ఫారములు మొదలైన వాటికొరకు వ్రాసే జాబులలో తపాలా బిళ్ళలుగానీ, పోస్టల్ ఆర్డర్లుగానీ పంపకూడదు.

బి. డి. యస్. లో ప్రీ ప్రొఫెషనల్ కోర్సులో ప్రవేశానికై అభ్యర్థులు యీ క్రింద తెలిపిన కనీస విద్యార్హతలు కలిగి వుండవలెను:-

(అ) బయొలాజికల్ సైన్సెస్‌ను ఒక సబ్జెక్టుగా తీసుకొని ప్రీ యూనివర్సిటీ సైన్స్ కోర్సు పరీక్షలో ఉత్తీర్ణులై వుండవలెను; లేదా

(ఆ) బయొలాజికల్ సైన్సెస్‌ను ఒక సబ్జెక్టుగా తీసుకొని ఆంధ్రప్రద

రేపే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల

పరమాత్ముడైన కృష్ణునిచే పూజింపబడిన మహాభక్తుని మహోత్తర గాథ

శ్రీ గాయత్రీ ఫిలిమ్స్ వారి

శ్రీకృష్ణ కుచేల

నిర్మాత దర్శకుడు-చిత్రపు నారాయణమూర్తి B.A.

తా: కన్నాంబ, సి. యస్. ఆర్; రఘురామయ్య, ముక్కామల, రామన్నపంతులు, రమాదేవి, పద్మనాభం, రాజశ్రీ మొ॥

సాగర్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

మరియు రామా- వరంగల్.

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మహాసుప్రసిద్ధ లేబరేటరి సమర్పించు

జూపిటర్స్:

కత్తిపట్టిన రైతు

తా: ఎమ్. జి. రామచంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి. మధురం.

కమల్ హైద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.

ఆటలు: 6-00, 9-30 గం॥

రేపటి నుండి: అజంతా- సికింద్రాబాద్.

(Nima) —అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

6 వ వారం॥

గీతా పిక్చర్స్

ఋష్యశృంగ

(తెలుగు)

చిత్రా రీగల్ లక్ష్మి

సికింద్రాబాద్. ఖైరతాబాద్. వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30.

—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

బ్యాంకుల ద్వారా పరపతి సౌకర్యాల విస్తరణ

దేశంలో బ్యాంకింగు వ్యవస్థపై రిజర్వుబ్యాంకి నివేదిక

పెద్ద బ్యాంకుల నికరలాభాల పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 21

బ్యాంకులు కల్పించే పరపతి సౌకర్యాలు ఎన్నడూ లేనంత ఎక్కువగా విస్తృతి చెందడం, బ్యాంకి డిపాజిట్ల పెరుగుదల చాలా తగ్గడం, బ్యాంకి పరపతులను పరిమితం చేయడానికి కొత్త చర్యలు అనుసరించడం ఇవి 1960లో భారత బ్యాంకింగు వ్యవస్థలో వచ్చిన పరిణామాలు.

భారతదేశంలో బ్యాంకింగు రంగం ప్రగతిని గురించి 1960వ సంవత్సరానికి రిజర్వు బ్యాంకి ఆఫ్ ఇండియా తయారుచేసిన నివేదికలో యీపరిణామాలు సమీక్షించ బడ్డాయి. ఈనివేదిక ఈవారే ప్రకటించ బడింది. బ్యాంకింగు వ్యవస్థలోగల దొసుగులూ వాటిని నివారించడానికి శాసనం చేయవలసిన అవశ్యకత, బ్యాంకింగు వ్యవస్థను పటిష్ఠం చేయడానికి అధికారులు తీసుకోదగు చర్యలు యివి కూడా యీ నివేదికలో ప్రస్తావించ బడ్డాయి.

1960లో వాణిజ్య బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రు. 1855 కోట్లకు అంటే రు. 89 కోట్లు పెరిగాయి. 1959-1958 సంవత్సరాలలో ఆ పెరుగుదల వరుసగా రు. 258 కోట్లూ, రు. 216 కోట్లూను. కోరిన వెంటనే ఇచ్చే డిపాజిట్ల మొత్తం రు. 51 కోట్లు పెరిగింది. ఆ మొత్తం 1959లో రు 19 కోట్లు పెరిగింది 1958లో రు 10కోట్లు తగ్గింది. నిర్ణీతకాల పరిమితి డిపాజిట్ల మొత్తం సమీక్షా కాలంలో రు. 12 కోట్లు తగ్గింది. 1959లో ఆ మొత్తం రు. 234 కోట్లు పెరిగింది. 1958లో రు. 228 కోట్లు పెరిగింది.

సమీక్షా సంవత్సరంలో బ్యాంకుల ఇరవులపై వత్తిడి ఎక్కువైనదనడానికి షెడ్యూలు బ్యాంకులు రిజర్వు బ్యాంకునుంచి హెచ్చు మొత్తాలు అప్పుతీసుకోడమే నిదర్శనం. ఆవిధంగా షెడ్యూల్డు బ్యాంకు అప్పుతీసుకున్న మొత్తం 1959లో ఒకకోటి రూపాయలుకాగా సమీక్షా సంవత్సరంలో అది 50 కోట్ల రూపాయలు ప్రభుత్వ సెక్యూరిటీలలో షెడ్యూల్డు బ్యాంకులు పెట్టిన పెట్టుబడులు అంతకు ముందు సంవత్సరంకంటే రు. 157 కోట్లు తగ్గింది అంటే ఆ పెట్టుబడుల 1960లో 681 కోట్ల రూపాయలు. 1959 లో ఈ పెట్టుబడుల పెరుగుదల 150 కోట్లు. పి యల్, 480 నిధులను రిజర్వు బ్యాంకుకు బదిలీచేయడంవల్ల లభించిన మొత్తం కూడా చేరివున్నది. ఫలితంగా పెట్టుబడులు డిపాజిట్లు నిష్పత్తి సమీక్షా సంవత్సరంలో 38 4 శాతంకు తగ్గింది. అంతకుముందు సంవత్సరంలో అది 48.4 శాతంగా వున్నది.

షెడ్యూల్డు బ్యాంకులు కల్పించిన పరపతి మొత్తం అత్యధికం. ఆమొత్తం 196.లో 208 కోట్ల రూపాయలు. ఆ మొత్తం 1959లో 91 కోట్లు 1958లో 11 కోట్లు పరపతి డిపాజిట్ల నిష్పత్తి 1959లో 52.2 శాతంకాగా 196.లో 62.5 శాతం. ఋణాల గిరాకీని పరిమితం చేయడానికి రిజర్వు బ్యాంకు సమీక్షా సంవత్సరంలో అనేక చర్యలను అమలు జరపవలసి వచ్చింది షెడ్యూల్డు బ్యాంకులు అదనపురిజర్వు నిధులను కలిగివుండాలని 1960 మార్చిలో రిజర్వు బ్యాంకు తొలిసారిగా ఉత్తర్వు చేయడం తిరిగి 1960 మే నెలలో ఆ రిజర్వు విధి మొత్తాన్ని మరికొంత పెంచడం జరిగింది. ఎంచుకొన్న పరపతి కంట్రోళ్ళు చిక్కులు లేని అడ్వాన్సులకు షేర్లు జనవనార హామీలపై యిచ్చే అడ్వాన్సులకు విస్తరింప చేయబడింది. బిల్లు మార్కెటు పథకం క్రిందగల సౌకర్యాలు కూడా పరిమితం చేయబడ్డాయి. రిజర్వు బ్యాంకు 1960 అక్టోబరు 1వ తేదీనుంచీ హెచ్చు రేట్ల పద్ధతి ప్రవేశపెట్టింది. షెడ్యూల్డు బ్యాంకులు రిజర్వు బ్యాంకునుంచి అప్పు తీసుకునే మొత్తాలననుసరించి మూడు దశల రేట్లపద్ధతి ప్రవేశపెట్టి రిజర్వు బ్యాంకుతో షెడ్యూల్డు బ్యాంకుల లావాదేవీలను క్రమబద్ధంచేసింది. దానితోపాటు షెడ్యూల్డు బ్యాంకు యిచ్చే ఋణాలకు నూటికి 5 వంతుల కనీస వడ్డీరేటుకు కట్టుబడి వుండాలనీ వాటి సగటు వడ్డీ రేట్లు అరశాతంకు పెంచాలనీ నిరోధం జరిగింది. ఆహార ధాన్యాలహామీపై యిచ్చే ఋణాలపైగల కంట్రోళ్లు సడలించ బడ్డాయి. పంచదార హామీపై యిచ్చే అడ్వాన్సులపైగల కంట్రోళ్ళు కూడా సడలించ బడ్డాయి.

ఒక్కొక్క దానికి రు. 5 కోట్లు లేదా అంతకు పైబడి డిపాజిట్లుగల 26 పెద్ద భారత షెడ్యూల్డు బ్యాంకుల లాభనష్ట పద్ధులను పరిశీలిస్తే, వాటి నికర లాభము రు. 9.2 కోట్లు అంటే రు. 1.8 కోట్లు (లేదా 25 శాతము) పెరిగిందని తెలిస్తోంది. వాటి నికర లాభము 1959 లో రు. 7.4 కోట్లు, 1958 లో రు. 7.5 కోట్లు.

ఏతావతా, బ్యాంకింగు వ్యవస్థ ఎదుర్కొనే కొన్ని ప్రధాన సమస్యలను ఈ నివేదిక బహిర్గతము చేసింది.

హెచ్.ఎస్.సి,హయ్యర్ సెకండరీ మల్టీపర్పస్ సప్లిమెంటరీ ఫలితాలు

హైద్రాబాద్, జూన్ 21

గత మార్చి, ఏప్రిల్‌ల్లో జరిగిన హెచ్.ఎస్.సి.(తెలంగాణ), హయ్యర్ సెకండరీ, మల్టిపర్పస్ (తెలంగాణ-ఆంధ్ర)పరీక్షల సప్లిమెంటరీ ఫలితాలు-మనుపు నిలిపివేయబడిన అభ్యర్థులవి-దిగువ ఇస్తున్నాం.

(ఇందులోకూడా వెల్వడిన నంబర్ల విద్యార్థుల ఫలితాలు ఇంకా నిలిపి ఉంచబడినవన్నమాట.)

హెచ్.ఎస్.సి (తెలంగాణ)

ప్రథమ: 1785 ద్వితీయ: 1507 19 1615 1719 22 23 27 63 1830 4497 453 తృతీయ: 1524 55 76 77 1617 76 79 1706 29 30 35 39 48 60 84 1821 22 34 49 4449 61 4537 47 76 6976 9708 21.

కంపార్టు మెంటల్ : 15763 తప్పినవారు : 65 67 1489 92 98 1501 2 3 5 20 23 32 33 34 35 38 39 40 41 42 43 1616 74 75 78 80 83 84 85 86 87 89 1701 2 3 4 18 24 26 36 40 50 52 56 58 59 61 62 68 80 81 83 1812 13 24 26 31 35 38 39 53 4434 35 48 52 62 67 69 98 99 4500 35 36 48 49 50 77 91 92 6962 63 74 86 9702 3 4 5 9 20 22 23 24 12288 89 15719.

హయ్యర్ సెకండరీ (మల్టీపర్పస్-తెలంగాణ)

ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులలో ఎవ్వరూలేరు. తృతీయ కంపార్టుమెంటల్ : 3382 86 87 89 3662 71 72 తప్పినవారు:1395 3109 10 11 12 3369 70 71 72 73 74 75 76 77 79 81 83 84 85 88 90 91 92 3656 69 70 77 80 81 82.

ఆయుర్వేద విశారద

భారతీయ వైద్య మండలి నిర్వహించిన ఆయుర్వేద విశారద ఫలితాలు:

ప్రథమ పరీక్ష: 1 4 7 9 14 15 17 18 22 23 26 27 28 30 38 41 52 53 55 56 57 61 63 66 67 69 70 71 80 84 85 88 96 97 107 9 14 15 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 34 35 36 37 38 41 43 44.

ద్వితీయ పరీక్ష: 154 55 57 60 62 66 68 72 73 74 83 87 89 90 94 97 99 201 7 8 10 11 13 15 17 18 19 20 21 22 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 45 46 47 48 50 51 52 53 మరియు 418.

తృతీయ: 289 91 93 94 95 98 305 7 8 12 17 21 26 29 34 35 50 58 62 63 64 66 67 68 70 71 74 75 76 83 84 85 87 88 90.

డి. ఐ. ఎం. హోమియో

ప్రథమ పరీక్ష: 146 50 52.

ద్వితీయ పరీక్ష: 256 57 58 59 60 61 63 64 65 66 67 68 70 73 75 79 81 82 83 84 85 418. తృతీయ పరీక్ష: 391 92 94 99 403 7 8 14 15 16.

కామర్స్ డిప్లొమా

గత మేనెలలో టెక్నికల్ ఎడ్యుకేషన్-ట్రేనింగ్‌బోర్డు నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఈదిగువ ఇవ్వబడుతున్నాయి:

కామర్స్ డిప్లొమా ప్రథమ: 13 ద్వితీయ: 4 7 తృతీయ: 2 5 9 11 16 20 21 29 34 35 37.

బ్యాంకింగ్ డిప్లొమా

తృతీయ, 51 63.

కామర్స్ డిప్లొమాలో ఇంగ్లీషు పార్టుహోండు పరీక్షలో 14 48, పార్టు హోండు కరెస్పాండెన్సు అండ్ ప్రెసిస్ రైటింగులలో 26 నంబరు అభ్యర్థులు తప్పారు.

బ్యాంకింగ్ డిప్లొమాలో ఇంగ్లీషు టైప్ రైటింగ్‌లో 50 68 కరస్పాండెన్స్ ప్రెసిస్ రైటింగులో 62 ఇంగ్లీషు పార్టుహోండులో 69తప్పారు: వీరు తరువాతి పరీక్షలకు ఆయా విషయాలలో హాజరుకావచ్చు.

[మొదటిపేజీ తరువాయి]

దృష్టిలో వుంచుకొని, పంచాయతీ శాసనాన్ని రూపొందించాలి". అని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ప్రస్తుతం పంచాయతీ శాసనం ఆంధ్ర తెలంగాణాలలో వేర్వేరుగా నున్నందున వాటిని ఏకం చేయుటకు సమగ్రమైన బిల్లును ప్రభుత్వం తయారు చేసిందని, అదిప్పుడు సంయుక్త పరిశీలన సంఘ స్థాయిలో ఉన్నదని మంత్రి చెప్పారు. ఈ సమగ్రమైన బిల్లు న్యాయ పంచాయతీలకు కూడ అవకాశం కల్పిస్తుందట.

షెడ్యూల్డు ప్రాంతాలు మినహా, రాష్ట్రమంతటా పంచాయతీలు ఏర్పాటు చేయబడినాయని మన షెడ్యూల్డు ప్రాంతాల్లో కూడా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వము చర్యలు తీసుకొనవలసిందిగా శ్రీ ధేబర్ గత సంవత్సరము సూచించారని, గిరిజనులు కూడ మిగతా వారిలాగా తమ వ్యవహారాలను తామే తీర్చి దిద్దుకొనటానికి వీలవుతుందని. ప్రభుత్వము ఈ సూచనను పరిశీలించి, షెడ్యూల్డు ప్రాంతాల్లో పంచాయతీలను ఏర్పాటు చేయటానికి నిశ్చయించిందని షెడ్యూల్డు ప్రాంతాల్లోని సుమారు 2,600 గ్రామాల్లో సుమారు 800 పంచాయతీలను ప్రారంభించాల్సిఉన్నదని మంత్రి తెల్పారు.

"పంచాయితీలు విధించే పన్నులే గాక వాటి ఆర్థిక స్తోమతను బలపరచటానికిగాను, ప్రభుత్వము తలసరి 25 నయాపైసల చొప్పున ప్రతిపంచాయితీకి గ్రాంటు ఇస్తుంది. ఆర్థికముగా వెనుకబడి, ప్రధాన సౌకర్యాలు సమకూర్చలేకుండావున్న పంచాయతీలకు సహాయపడాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము, పంచాయతీలకుగాను కాలదోషము పట్టిని "ఈక్వలైజేషన్ విధి"ని సమకూర్చింది. ఈ గ్రాంటుకు ప్రభుత్వము జనాభాలో తలసరికి 25 నయాపైసలు ఇస్తుంది. అంటే ఏడాదికి సుమారు రు. 65.00 లక్షలు ఆర్థికతవున్న పంచాయతీలకు ఇవ్వటానికిగాను ఈ మొత్తము జిల్లా పరిషత్తులకు అందజేయబడుతుంది. పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల ఆర్థిక స్తోమతను పెంచడానికై భూమి శిస్తుపై రూపాయికి మరో 19 నయాపైసలు స్థానిక సెస్‌ను పెంచే ఒక బిల్లును ప్రభుత్వము శాసన సభలో ప్రవేశపెట్టింది. దీనివల్ల యేటా రు. 178 లక్షల ఆదాయము వస్తుందని అంచనా".

అధికారాన్ని గ్రామ, మండలి, జిల్లా స్థాయల్లో ప్రజల పరం చేయటము వివేకవంతము కాదేమోనని కొందరికి సందేహాలు ఉండవచ్చు. పూర్వము ప్రజా సంస్థలను ప్రభుత్వములో ఒక భాగముగా గుర్తించలేదు. ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించే సంస్థలుగా వాటిని వినియోగించటము జరగలేదు. ప్రభుత్వ శాఖలు, ప్రజాసంస్థలు ఒకదానికొకటి పోటీగా కూడ పనిచేసినాయి, ప్రజలను సామూహికముగా కాక వ్యక్తిగతంగానే పరిగణించటము జరిగింది. గ్రామాల్లో పూర్వమున్న సంఘీభావము సన్నగిల్లింది. పాత సంస్థలు ప్రజల సంకల్పాలను ప్రతిబింబించలేక పోయినయి. తత్ఫలితముగా వాటికి బలము లేకపోయింది. స్వావలంబనం స్వయం సహాయం మృగ్యమైనాయి. ప్రజలు అధికారులను ఆశ్రయించటం ఆరంభించారు. కాని ప్రస్తుత పరిస్థితిలో ప్రాతినిధ్య సంస్థలన్నిటికి స్పష్టంగా క్రియారంగాలను నిర్దేశించటం జరిగింది అలాగే తగిన వసతులు, సిబ్బంది కేటాయించ బడినవని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ప్రజాస్వామిక సంస్థలు సక్రమంగా పనిచేయాలంటే అది ఆదేశాలవల్ల, నియమ నిబంధనా వలల వలన జరిగేది కాదని, అందుకు సాంఘిక మనస్తత్వాన్ని, ప్రజాస్వామిక భావాన్ని అలవరచుకోవాలని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ప్రతి గ్రామం సాంఘిక శక్తికి చైతన్యవంతమైన కేంద్రంగా పరిణమించాలి. అప్పుడె దేశ పురోగమనానికి కావలసిన ఊపు వస్తుంది. నిజమైన గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించి, విలక్షణ కొనటంలో మన మందరం చేసే కృషి విజయవంతం కావాలని మంత్రి ఆశించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జిల్లా పరిషత్ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ ప్రాంతములో దిగువ సుచాహరించిన పదవులలో నియామకమునకు 1-7-1961 వరకు అందునట్లు అభ్యర్థుల స్వదస్తూరితోగల దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగమునకు దరఖాస్తు పంపు అభ్యర్థులు తెలంగాణ ప్రాంతములో 15 సంవత్సరముల నివాసముగల సర్టిఫికెట్ పొంది యుండవలెను. జిల్లా పరిషత్ కార్యాలయములో (కలెక్టరేట్) డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీముందు 4-7-1961 ఉదయం 10-0 గం. ఇంటర్ వ్యూకు తమ స్వంత ఖర్చులపై హాజరయి ఒరిజినల్ సర్టిఫికెట్లు చూపించ వలెను. రూఢిపరచబడిన పెన్షనీయల్ కాపీలు దరఖాస్తువెంట జతపరుచవలెను. దరఖాస్తులు దిగువ అడ్రసుకు పంపవలెను. విద్యా యోగ్యతలు, నిబంధనలు షరతుల వివరములు దిగువ సుచాహరించిన పదవికి ఎదురుగా పేర్కొన బడినవి:-

ప్రతి దరఖాస్తుదారు రుసుము రు. 5/- (ఐదు రూపాయలు) మహబూబ్‌నగర్ జిల్లాలోని గవర్నమెంట్ ట్రెజరీ, లేక స్టేట్ బ్యాంక్ బ్రాంచీలలో "జిల్లా పరిషత్ ఫండ్ మహబూబ్‌నగర్" పద్దుక్రింద చెల్లించవలెను. చలాన్ రసీదు దరఖాస్తువెంట పంపించవలెను. నిమ్నతరగతులు, కొండజాతులు, వెనుకబడ్డ వర్గముల వారు రుసుము చెల్లించనవసరములేదు. నిమ్నతరగతులు, కొండజాతులు, వెనుకబడ్డ వర్గములకు సంబంధించిన అభ్యర్థులు తాలూకా తహసిల్దార్ నుండి సర్టిఫికెట్ పొంది అట్టి దానిని దరఖాస్తువెంట జతపరుచ వలెను.

పైన కోరబడిన వివరములు ఖచ్చితముగా పేర్కొనబడనట్టి దరఖాస్తులు పరిశీలించ బడవు.

వరుస సంఖ్య	పదవి పేరు	వేతనపు స్కేలు	ఖాళీల సంఖ్య	వయఃపరిమితి	కనీస విద్యాయోగ్యతలు
1	2	3	4	5	6
1.	విలేజి లెవెల్ వర్కర్స్	50-120	80	18 సం॥ నిండియు 30 సం॥ లోపు వుండవలెను.	హెచ్.ఎస్.సి. లేక సమానపరీక్ష.
2.	లోవర్ డివిజన్ గుమాస్తాలు	50-120	10	,,	,,
3.	టైపిస్టులు	50-120	5	,,	హెచ్.ఎస్.సి. లేక సమాన పరీక్ష మరియు లోవర్ గ్రేడ్ లేక హయ్యర్ గ్రేడ్ టైప్‌రైటింగ్ పరీక్ష ప్యాసై వుండవలెను.
4.	గ్రామ సేవికలు	50-120	10	35 సం॥ లోపు	హెచ్.ఎస్.సి. లేక సమాన పరీక్ష ప్యాసై వుండవలెను. మరియు 8వ ఫారం ప్యాసై గుర్తించిన సంస్థలో చేతివృత్తుల శిక్షణపొందినవారి దరఖాస్తులుకూడా పరిశీలించబడును.
5.	మెటర్నిటీ అసిస్టెంట్లు	50-2-64-3-85	15	,,	8 వ తరగతి ప్యాసై అర్జిలరీస్ మరియు మంత్రసానుల శిక్షణ పొందవలెను.
6.	గ్రాడ్యుయేట్ మహిళా ఉపాధ్యాయినులు.	90-200	5	18 సం॥ నిండియు 30 సం॥ లోపు వుండవలెను.	బి. ఎ. లేక బి.ఎస్.సి., బి. ఎడ్ లెక్కల గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యము.
7.	గ్రాడ్యుయేట్ అసిస్టెంట్లు.	90-200	20	,,	,,
8.	మెట్రిక్యులేట్ టీచర్లు (శిక్షణ పొందిన వారు)	50-120	15	,,	హెచ్.ఎస్.సి. లేక సమానపరీక్ష ప్యాసై శిక్షణ పొంది వుండవలెను. శిక్షణ పొందనివారిని రు. 30-60 గ్రేడులో నియమించ బడును.
9.	సంగీత ఉపాధ్యాయినులు(మహిళలు)	45-2-55-3-100-4-120	2	,,	గుర్తించబడిన సంగీత పాఠశాలలలో డిప్లొమా పొందవలెను.
10.	టైలరింగ్ ఇన్‌స్ట్రక్టర్లు	,,	3	,,	హెచ్.ఎస్.సి. మరియు టైలరింగ్ కోర్సు ప్యాసైన సర్టిఫికెట్.
11.	డ్రైవర్లు	41-2-65	3	,,	డ్రైవింగ్ సర్టిఫికెట్ పొంది వుండవలెను
12.	డ్రాయింగ్ మాస్టర్లు	50-120	5	,,	హెచ్.ఎస్.సి. మరియు టెక్నికల్ సర్టిఫికెట్.
13.	క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్లు	50-120	5	,,	,,
14	ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్లు	50-120	10	,,	హెచ్.ఎస్.సి. మరియు ఫిజికల్ ట్రైనింగ్ సర్టిఫికెట్.
15.	ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్లు(మహిళలు)	50-120	3	,,	,,
16.	తెలుగు పండితులు, కనీస సాధారణ విద్యాయోగ్యతలు హెచ్.ఎస్.సి. ప్యాసై తెలుగులో విద్వాన్ అయిన వుండవలెను.	90-200		,,	——

(పి. రాజగోపాలరావు)

కార్యదర్శి.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్

ఉద్యోగ ఖాళి

కుటుంబ నియంత్రణలో శిక్షణ పొందినట్టి వారి నుండి ఒక హెల్త్ విజిటర్ పదవికై దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రస్తుతము యీ పదవి తాత్కాలికమైన దైనప్పటికీ శాశ్వతంగా మార్చబడవచ్చు

వేతనం: రు. 90-4-110-5-150 మరియు నిబంధనల ప్రకారము సాధారణంగా యివ్వబడు అలవెన్సులే కాక కన్వేయన్సు అలవెన్సు రు. 15 ఇవ్వబడును.

యోగ్యతలు:- హెల్తు విజిటర్స్ శిక్షణకోర్సు సర్టిఫికేట్, కుటుంబ నియంత్రణలో శిక్షణ.

వయస్సు:- 30 సంవత్సరములకు లోపు యున్నట్టి తెలంగాణ ముల్కీ మాత్రమే అర్హుడు.

వయస్సు, విద్య, యితర యోగ్యతలు, అనుభవము తదితర సర్టిఫికెట్లతో అభ్యర్థి స్వీయ దస్తూరి అభ్యర్థన పత్రము 1961 జులైలోగా కమిష్నర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, దారుల్షఫా, హైద్రాబాద్-2 నకు చేరునట్లు అంపాలి.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు ప్రయాణ భృతి యివ్వబడదు.

కమిష్నర్.

కావలెను

ఈ క్రింది కోర్సులలో శిక్షణ పొందుటకు స్త్రీ పురుష అభ్యర్థులు కావలెను: సివిల్ ఓవర్ సీయర్లు, సివిల్ డ్రాఫ్ట్స్‌మన్, మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్, సర్వేయర్లు(లోవర్ మరియు హయ్యర్ గ్రేడు) రేడియో ఇంజనీరింగ్ (ఒక సంవత్సరము) రేడియో మెకానికల్ కోర్స్, పోస్టు మరియు రైల్వే టెలిగ్రాఫి సిగ్నలింగ్, వైర్‌లెస్ మరియు టెలిఫోన్ ఆపరేటర్ కోర్సులు. అర్హతలు: హెచ్.ఎస్.సి. లేక ఎస్.ఎస్.ఎల్.సి. లో పి. యు. సి. ప్యాసైనా. తప్పని సరి నయాపైసలు మనియార్డరు చేసి ప్రిన్సిపాల్, కారక్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, రామకృష్ణా బిల్డింగ్స్, తిలక్ రోడ్ హైద్రాబాద్‌కు దరఖాస్తు పంపవలెను.

[Excellent]

రేపు సా॥ 3-0 గం॥ నుండి బ్రహ్మాండమైన విడుదల

కడుపు బ్రద్దలయ్యేటంత కమ్మని హాస్యరసగాథ

ఎస్, అండ్ పి. ఫిలిమ్స్

ముసుగు వీరుడు

తారలు: రంగన్, సంధ్య, వీరప్ప,వింతగుర్రం, సంతానం, మ్యూజిక్ శునకం ఉషా.

దర్శకత్వం:- జువన ఎం. ఎ. బి ఎడ్.

రాహత్ ముషీరాబాద్ రీగల్ హైద్రాబాద్

ఆటలు: 3-0, 6-30, 9-30 గం॥

31-6-61 నుండి: చిత్రా- సికింద్రాబాద్

మరియు తెలంగాణ ముఖ్య కేంద్రములలో.

వాణి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M. A. for the Golkonda PublicationsLtd at the GolkondaPrinting Press, Hyderabad (A. P)